




నేటి దినపత్రిక సూర్య

www.suryaa.com

గుంటూరు పల్నాడు

సోమవారం 6 అక్టోబర్ 2025 - పేజీలు 8


# రొమ్ము క్యాన్సర్‌పై... అవగాహన అవసరం






- కిమ్స్ చక్ర కేన్సర్ సెంటర్ వారు చేస్తున్న కార్యక్రమాలు అభినందనీయం
- సినీనటి హెబ్బా పటేల్

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

స్థానిక బృందావన్ గార్డెన్స్‌లో గల, ఎన్టీఆర్ స్టేడియం వద్ద, కిమ్స్ చక్ర క్యాన్సర్ సెంటర్, తక్కెళ్ళపాడు, గుంటూరు వారి ఆధ్వర్యంలో రొమ్ము క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమం, వాకథాన్‌ను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి డిప్యూటీ మేయర్ సజీలా, సిమ్స్ అధినేత బి. శివ శిరీష, సినీ నటి హెబ్బా పటేల్‌లు ముఖ్య విశిష్ట అతిధులుగా పాల్గొని, ప్రసంగించారు. వారు మాట్లాడుతూ మహిళలలో రొమ్ము క్యాన్సర్‌పై అవగాహన పెంచుకోవాలనే అవసరాన్ని వివరించారు. క్యాన్సర్‌ను ముందుగా గుర్తిస్తే నివారించవచ్చునని, ప్రతి సంవత్సరం సుమరు 15 లక్షల మంది క్యాన్సర్ వ్యాధి బారిన పడుతున్నారని కిమ్స్ చక్ర క్యాన్సర్ సెంటర్ సీనియర్ క్యాన్సర్ వైద్యనిపుణులు తెలపగా, క్యాన్సర్ పై ఇటువంటి అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి ప్రజలలో క్యాన్సర్ విషయాలు తెలిసే విధంగా చేయడం అభినందనీ యమని, వైద్యులు చెప్పిన సలహాలు సూచనలు పాటించి, క్యాన్సర్ బారిన

మిగతా 3వ పేజీలో

### నేడు జిల్లా స్థాయిలో స్వచ్ఛ ఆంధ్ర

# అవార్డుల బహూకరణ



**గుంటూరు, మేజర్ న్యూస్:**స్వచ్ఛ ఆంధ్ర అవార్డుల జిల్లా స్థాయి బహుకరణ కార్యక్రమం నేడు జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. అవార్డుల బహుకరణ కార్యక్రమం సోమవారం మధ్యాహ్నం మూడు గంటల నుండి శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో జరుగుతుందని తెలిపారు. జిల్లాకు 5 రాష్ట్ర స్థాయి అవార్డులు, 48 జిల్లా స్థాయి అవార్డులు వచ్చాయని జిల్లా కలెక్టర్ తెలిపారు. వివరాలను స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర (సస) పోర్టల్‌లో పొందుపరిచినట్లు తెలిపారు. స్వచ్ఛ నగర, మండలాలు, స్వచ్ఛ గ్రామ పంచాయతీలు, స్వచ్ఛ పాఠశాలలు, స్వచ్ఛ ఆసుపత్రులు, స్వచ్ఛ కార్యాలయాలు, స్వచ్ఛ రైతు బజార్లు, స్వచ్ఛ బస్ స్టేషన్లు, స్వచ్ఛ పరిశ్రమలు మొదలైన వివిధ విభాగాలలో అవార్డులకు ఎంపిక చేయడం జరిగిందని వివరించారు. స్వచ్ఛ ఆంధ్ర ప్రోత్సాహక అవార్డులు - 2025కు, స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర (%ాూూా%) కార్యక్రమాల కింద స్వచ్ఛతా కార్యకలాపాలపై చేసిన ప్రశంశనీయ కృషిని గుర్తించడానికి ప్రభుత్వం అవార్డులను ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందేనని అన్నారు. ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణ, బహిరంగ ప్రదేశాలలో శుభ్రత, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం, (తగ్గించటం, మళ్లీ ఉపయోగించడం, రీసైకిల్), సుస్థిర పద్ధతులలో కొత్త ప్రమాణాలను నిర్ణయించడం తదితర అంశాలలో అవార్డు గ్రహీతలు పని చేయడం జరిగిందన్నారు. అవార్డులను మొత్తం 17 కేటగిరీలలో ప్రభుత్వం ఇవ్వడం జరిగిందని చెప్పారు. వివిధ రంగాల్లో అసాధారణ ప్రతిభను గుర్తించడానికి, అన్ని రంగాలలో ఉన్న వారి భాగస్వామ్యం పెంచుటకు స్వచ్ఛ సర్వేక్షణ అవార్డులను ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు. అక్టోబర్ 6న విజయవాడలో రాష్ట్ర స్థాయి అవార్డుల పంపిణీ కార్యక్రమం జరుగుతుందని అన్నారు.

**అవార్డులు - అవార్డుల విభాగాలు**

**రాష్ట్రస్థాయి అవార్డులు :**

- స్వచ్ఛ మున్సిపాలిటీలలో గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ (స్వచ్ఛ సర్వేక్షన్ అవార్డు ప్రత్యేక కేటగిరి)
- మంగళగిరి - తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్

మిగతా 3వ పేజీలో

# పలుచోట్ల పిడుగులు పడే అవకాశం



**గుంటూరు, మేజర్ న్యూస్ :** ఏపీలోని పలు జిల్లాల్లో రానున్న మూడు గంటల్లో పిడుగులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ శాఖ హెచ్చరించింది. విజయనగరం, విశాఖ, అల్లూరి, అనకాపల్లి, కోనసీమ, గుంటూరు, పల్నాడు జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసిన అధికారులు.. ఆయా జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో పిడుగులతో కూడిన మోస్తరు నుంచి భారీ వర్షాలు పడే అవకాశం ఉందని తెలిపారు. ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని, ఎవరూ చెట్ల కింద ఉండొద్దని సూచించారు. మరోవైపు, కాకినాడ, తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి, ఏలూరు, బాపట్ల, ప్రకాశం, నెల్లూరు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేశారు. ఆయా జిల్లాల్లో కొన్ని చోట్ల పిడుగులతో కూడిన మోస్తరు వర్షాలకు అవకాశం ఉందని తెలిపారు. ఈదురు గాలులు సైతం వీచే అవకాశం ఉందని పేర్కొంటూ ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ తెలిపారు.




3 లో

# తురకపాలెంలో ఆగని చావులు

# ఏపీపీ పరీక్షకు పోలీసుల ప్రతిష్ట బందోబస్తు



**గుంటూరు జిల్లా క్రైమ్, మేజర్ న్యూస్ :** నల్లపాడు పోలీస్ స్టేషన్ పరిధిలోని పలకలూరు రోడ్డు విజ్ఞాన్ నిరులా విద్యాలయంలో జరుగుతున్న అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ల పరీక్ష ఆదివారం సజావుగా జరిగింది. జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆధ్వర్యంలో పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. గుంటూరు జిల్లా అదనపు ఎస్పీ(అడ్మిన్) G V.రమణమూర్తి నోడల్ అధికారిగా వ్యవహరించారు. ఈ సందర్భంగా పరీక్ష రాసేందుకు హాజరైన అభ్యర్థులను పరీక్ష కేంద్రంలోనికి క్షుణ్ణంగా తనిఖీ నిర్వహించిన తర్వాతే అనుమతించాలని చెప్పిన ఆదేశాలను పోలీస్ అధికారులు మరియు సిబ్బంది అమలుపరుస్తున్న విధానాన్ని పరిశీలించారు. పరీక్ష కేంద్రంలో అభ్యర్థుల సీటింగ్ ఏర్పాట్లను, పరీక్షల సరళిని పరిశీలించి, ఇన్విజిలేటర్లతో మాట్లాడి ఏదైనా సమస్య తలెత్తితే వెంటే నోడల్ ఆఫీసర్ దృష్టికి తీసుకురావాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.రాధిక, ఇతర యాజమాన్యంతో మాట్లాడి పరీక్షల నిర్వహణ విధానాన్ని తెలుసుకుని,ఆ ప్రక్రియ సక్రమంగా జరిగే విధంగా పోలీస్ అధికారులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. పరీక్ష పత్రాలు కేంద్రంలోనికి తీసుకురావడం నుండి సమాధాన పత్రాలు తిరిగి అప్పగించే వరకు రూట్ మరియు పరీక్ష కేంద్రంలోనీ బందోబస్తు సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ, బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. కార్యక్రమంలో సౌత్ డిఎస్పీ శ్రీమతి భానోదయ, నల్లపాడు సీఐ వంశీధర్, ఎస్సై వాసు, కళాశాల ప్రిన్సిపాల్ పాతూరి రాధిక తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా దేపంగి కృపాకర్ మనుమడు రోషన్ జన్మదిన వేడుకలు

**– అనాధాశ్రమంలో వృద్ధులకు పండ్లు, నిత్యవసరాల పంపిణీ**



**పిడుగురాళ్ల మేజర్ న్యూస్ :**

రియల్ ఎస్టేట్ వ్యాపారి దేపంగి కృపాకర్ మనుమడు దేపంగి రోషన్ మొదటి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పిడుగురాళ్ల పట్టణం లెనిన్ నగర్ లో గల మదీనా మహిళా మండలి వృద్ధాశ్రమంలోని వృద్ధులకు పండ్లు, నిత్యవసరాలను రోషన్ కుమార్ తాతయ్య కృపాకర్ పంపిణీ చేశారు. అనంతరం చిరంజీవి రోషన్ నిండు నూరేళ్లు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలతో జీవిత కాలం వర్ధిల్లాలని ఫాదర్ ప్రార్థన చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపాడు. తన మనమడు బాగుండాలని ప్రార్థన చేసిన ఫాదర్ కు కృప ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వృద్ధులంతా రోషన్ ను మనస్ఫూర్తిగా దీవించారు.

# నిరుపేద అనారోగ్యం బాధితులకు ప్రభుత్వం సాయం : మంత్రి మనోహర్



**తెనాలి, మేజర్ న్యూస్ :**

కూటమి ప్రభుత్వం నిరుపేద అనారోగ్య బాధితులకు అండగా నిలుస్తుందని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. ఆదివారం తన కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఆయన 32 మంది లబ్ధిదారులకు రూ. 19.20 లక్షల చెక్కులను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెనాలి నియోజకవర్గంలో ఇప్పటి వరకు 275 మందికి రూ. 3.26 కోట్లను ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి అందించామన్నారు. ప్రజా సంక్షేమం అభివృద్ధి లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న వారి అవసరానికి తగిన విధంగా ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి సాయం అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో పలువురు జనసేన నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ఉచిత మెగా మెడికల్ క్యాంప్ మరియు కంటి వైద్య శిబిరం

**ప్రత్తిపాడు, మేజర్ న్యూస్ :** ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలి, అందరూ బాగుండాలి అనే ఉద్దేశంతో శ్రీమతి ముద్దన నాగరాజ కుమారి గారు, శ్రీ నర్రా బాలకృష్ణ గారి ఆధ్వర్యంలో కీ. శే శ్రీ నర్రా సుబ్బారామయ్య గారి జ్ఞాపకర్థం రోటరీ క్లబ్ సహకారం తో పెదనందిపాడు ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఆవరణలో ఆదివారం ఉదయం తొమ్మిది గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు ఉచిత వైద్య శిభిరం మరియు కంటి వైద్య శిబిరం కాటూరి మెడికల్ కాలేజీ అండ్ హాస్పిటల్ వారి సౌజన్యంతో నిర్వహించారు. ఈ ఉచిత వైద్య శిభిరాన్ని కీ. శే శ్రీ నర్రా సుబరామయ్య గారి ధర్మాపత్ని శ్రీమతి నర్రా మహాలక్షి గారు ప్రారంభించి ఈ క్యాంపు లో పాల్గొన్న కాటూరి మెడికల్ కళాశాల వైద్య సిబ్బందికి ధన్యవాదములు తెలియజేసినారు. ఈ మెడికల్ క్యాంపులో జిల్లాలోని మొట్టమొదటిసారిగా అత్యాధునిక సౌకర్యాలతో కూడిన బస్సులో ఆధునిక వైద్య పరికరాలతో ఈ క్యాంపు నందు జనరల్ మెడిసిన్ సాధారణ వ్యాధి వైద్య నిపుణులు, గుండెకు సంబంధించిన వైద్య నిపుణులు, స్త్రీ సంబంధిత వ్యాధి వైద్య నిపుణులు, ఎముకలు మరియు కీళ్ల వైద్య నిపుణులు, చెవి ముక్కు గొంతు సంబంధించిన వైద్య నిపుణులు, కంటి వైద్య నిపుణులు, జిల గజ్జి తామర ఎలర్జీ కి సంబంధించిన వైద్య నిపుణులు, ఆయాసం దగ్గు టిబి నిమ్ము ఊపిరితిత్తుల వైద్య నిపుణులు మరియు వరిబీజము హెర్నియా లూటి మొదలగు అన్ని జనరల్ సర్జరీలకు సంబంధించిన వైద్య నిపుణుల చే నిర్వహించబడిన ఉచిత మెగా వైద్య శిభిరానికి పెద నందిపాడు మరియు పరిసర ప్రాంతలా నుండి విచ్చేసిన 350 మందికి వివిధ రాకలైన వైద్య



సేవలు అందించడమే కాకుండా వారికి ఉచితంగా మందులు అందించడం జరిగినది.
ఈ కార్యక్రమం లో శ్రీ నర్రా బాలకృష్ణ, శ్రీమతి నర్రా మహాలక్ష్మి , రోటరీ క్లబ్ డిస్ట్రిక్ట్ చైర్మన్ శ్రీ పోపూరి లక్ష్మీనారాయణ , డిస్ట్రిక్ట్ అసిస్టెంట్ గవర్నర్ పోలిశెట్టి వీర రాఘవయ్య , కళాశాల ప్రిన్సిపాల్ డా. జి వీర రాఘవయ్య గారు, శ్రీ ఆళ్ళ హరిప్రసాద్ , కెప్టెన్ డా. పాతూరి శ్రీనివాస్ , కాటూరి మెడికల్ హాస్పిటల్ వైద్య బృందం, స్టాఫ్ మెంబెర్స్, కళాశాల మరియు నంది పాఠశాల సిబ్బంది మరియు ఎన్. సి. సి క్యాడెట్స్ పాల్గొన్నారు.

# సమగ్ర కులగణన తరువాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి

**– క్రాంతికుమార్**




**గుంటూరు, విద్య మేజర్ న్యూస్ :** గుంటూరు బీసీ సంక్షేమసంఘం రాష్ట్ర కార్యాలయంలో క్రాంతికుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బీసీ కుల జనగణన చేసి జనాభా దామాషా నిష్పత్తి ప్రకారం స్థానిక సంస్థ ఎన్నికల్లో 50 %శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కుమ్మర క్రాంతి కుమార్ డిమాండ్ చేశారు. తెలంగాణా ప్రభుత్వం బీసీ లకు స్థానిక సంస్థల ఎన్నికల లో 42% రిజర్వేషన్ లు కల్పించారని, ఎస్సీ, ఎస్టీ కులాలకు జనాభా ప్రాతిపదికనా రిజర్వేషన్ లు కల్పిస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి విజ్ఞప్తి చేస్తున్నామని, జనగణనలో కుల గణన చేపట్టాలని, సంక్షేమ కార్యక్రమాలలో ఆర్థిక స్థితిగతులు అనుసరించి ఆయా వర్గాల సంక్షేమ పథకాలు వర్తింపజేయాలన్నారు. రాష్ట్రంలో మూడు,నాలుగు మాసాలలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తున్నారు. అని రాష్ట్ర ప్రభుత్వం తెలియజేస్తుందని, అందులో జనాభా ప్రాతిపదికన బీసీ లకు సీట్లు కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అన్నవరపు నాగమల్లేశ్వరరావు,రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కోలా అశోక్,బీసీ నాయకులు రమణ పాల్గొన్నారు.

# బాల కోటేశ్వర స్వామి ఆలయ చైర్మన్ లక్ష్మీనారాయణకు ఘన సన్మానం




**తెనాలి, మేజర్ న్యూస్ :** వడ్లమూడిలోని శ్రీ బాల కోటేశ్వర స్వామి ఆలయ చైర్మన్ అనంత లక్ష్మీనారాయణను తెనాలిలో ఆదివారం ఘనంగా సత్కరించారు. తెనాలి డివిజన్, పట్టణ గౌడ సంఘ కార్యాలయంలో ఆ సంఘం నేతలు ఆయనను సత్కరించారు. కార్యక్రమంలో కౌన్సిలర్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ గుంటూరు కోటేశ్వరరావు, గీత బంధు సేవా సమితి ట్రస్ట్ చైర్మన్ వీరంకి రంగారావు, జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు తుళ్లూరు శ్రీనివాసరావు, రాష్ట్ర గౌడ సంఘం ఉపాధ్యక్షులు చెన్ను శ్రీనివాసరావు, పట్టణ గౌడ సంఘం అధ్యక్షులు బెల్లంకొండ సురేష్, తెనాలి నియోజకవర్గ గౌడ సంఘం అధ్యక్షులు కంభం బాలాజీ, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు గిరి గణేష్, తెనాలి డివిజన్ గౌడ సంఘం నాయకులు సాంబశివరావు, పట్టణ గౌడ సంఘం సెక్రటరీ కంచర్ల బాబూరావు, ట్రెజరర్ చెన్ను సురేష్, జిల్లా గౌడ సంఘం అర్బన్ మాజీ అధ్యక్షులు పీట సుబ్బరామయ్య తదితరులు ఉన్నారు.

# ఉద్యమాలతోనే సమస్యల పరిష్కారం



**తెనాలి, మేజర్ న్యూస్ :**

పేదలు ఉద్యమించకుండా సమస్యలు పరిష్కారం కావని ప్రభుత్వాలు కళ్ళు తెరవాలంటే ప్రజలు ఉద్యమాలలో రావాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎన్ భావనారాయణ పిలుపునిచ్చారు. ఆదివారం కొల్లిపర గుదిబండి వారి పాలెం హౌసింగ్ కాలనీలో పేదలతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వాలు పెద్దలకు రాయితీలుస్తూ పేదలను మాత్రం పన్నుల రూపంలో పీడిస్తున్నారన్నారు. సబ్సిడీలు పేరుతో తాయిలాలు ఇచ్చి ఇచ్చి ఓట్లు గుంజుకుని గద్దలెక్కుతారని పేర్కొన్నారు. ఆటో కార్మికులు రూ. 15 వేలు, జీఎస్టీ తగ్గింపు వంటి ప్రచారాలు జిమ్మిక్కులు చేస్తారు. ప్రైవేటు కంపెనీలు కు విద్యుత్ ఉత్పత్తి చేసుకుని లాభాలు దండుకుని మార్గాలు చూపుతూ వినియోగదారుల మీద భారాలు వేయటం పరిపాటిగా మారిందన్నారు. వినియోగదారుల మీద తాటికాయ అంత భారం వేసి ఆవగింజంత తగ్గించడం దుర్మార్గం అన్నారు. గతంలో తెలుగుదేశం హయాములో నిర్మించిన టిడ్కో ఇళ్లను జగన్ ప్రభుత్వం పట్టించుకోలేదని అందుకే ఇప్పుడు జగనన్న కాలనీలు అభివృద్ధి ఈ ప్రభుత్వం పట్టించుకోవటం లేదని విమర్శించారు.

అధికారంలో ఏ ప్రభుత్వం ఉన్న పేదలు కదిలితేనే సమస్యలు కొద్దిగా నైనా పరిష్కరించబడతాయని తెలిపారు. సిపిఎం సీనియర్ నాయకులు ములకా శివ సాంబిరెడ్డి మాట్లాడుతూ గుది బండి వారి పాలెం హౌసింగ్ కాలనీ ఏర్పడి మూడు సంవత్సరాలు గడిచినా గాని ఇంతవరకు అంతర్గత రహదారులు డ్రైనేజీ సౌకర్యం ఏర్పాటు చేయకపోవడం స్థానిక పేద ప్రజలు వర్షాకాలంలో బురదతో దోమలతో అవస్థలు పడుతున్నారు. సమస్యలు పరిష్కరించమని అర్జీలు ఇచ్చిన పట్టించుకోకపోవడం విచారకరమన్నారు. సోమవారం తాసిల్దార్ కార్యాలయం వద్ద జరిగే స్పందన కార్యక్రమం లో పేదలు పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.





# లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు

**వినుకొండ మేజర్ న్యూస్ :** అతి పురాతనమైన కొండమెట్ల వద్ద వేంచేసి ఉన్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం నిత్య అన్నదాన ప్రధాన సేవకులు జాజుల మాల్యాద్రి ఆధ్వర్యంలో 14 రోజులపాటు నవరాత్రుల కార్యక్రమాన్ని నిర్వహించారు ప్రతిరోజు కూడా ఉదయం కుంకుమ పూజ సాయంత్రం చండీ హోమం జరిగింది ఈ రోజున చివరి రోజుగా పూర్ణాహుతి కార్యక్రమాన్ని పూర్తిచేసుకుని అమ్మవారి ఊరేగింపు కార్యక్రమాన్ని కి ముఖ్య అతిథిగా ఒంగోలు జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాయపాటి అరుణ విచ్చేశారు చేతుల మీదుగా పూర్ణాహుతి కార్యక్రమాన్ని స్వామివారికి సమర్పించి అనంతరం అన్నదాన కార్యక్రమం కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు వారు మాట్లాడుతూ డొక్కా సీతమ్మ స్ఫూర్తితో 11 సంవత్సరాలుగా నిత్య అన్నదానాన్ని నిర్వహిస్తున్న ఆలయ కార్యనిర్వాక సేవకులు జాజుల మాల్యాద్రిని ప్రత్యేకంగా అభినందించారు మరో ముఖ్య అతిథి డి సి బి చైర్మన్ మక్కిన మల్లికార్జున రావు పాల్గొని మహిళలకు అమ్మవారి ప్రసాదాన్ని వారి చేతుల మీదుగా పంపిణీ చేశారు జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి నాగ శీను రాయల్ మాట్లాడుతూ విశ్వమాత కోసం రక్షణ ఆశ్రమ నిర్మాణం ప్రజలందరికీ సౌకర్యంగా ఇక్కడ ఏర్పాటు జరుగుతున్నాయని వారు తెలియజేశారు ఉమ్మడి గుంటూరు జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి నిశంకర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆధ్యాత్మిక సనాతన లైబ్రరీ వందేమాతరంగా దేశభక్తి పెంపొందించే ప్రయత్నాన్ని కార్యక్రమాన్ని రూపొందిస్తున్న ఆలయ కమిటీ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు .కార్యక్రమంలో మహిళా సేవకులు ఉష ఏటుకూరి కృష్ణవేణి తిరువాయిపాటి సరోజనమ్మ విడతల రమ పత్తి భ్రమరాంబ పెరవల్లి శ్రీదేవి బందిక వెంకటలక్ష్మి కాకుమాను సునీత పెద్ద ఎత్తున మహిళా భక్త బృందం పాల్గొన్నారు అదేవిధంగా ఎక్స్ ఏ జి పి ఎలవర్తి శ్రీనివాసరావు దంపతులు ప్రత్యేక పూజలు పాల్గొన్నారు కాకుమాను రామారావు బద్దిక నరసింహారావ తిరువాయి పార్టీ వెంకట హనుమంత సూరి రాము తారక్ వెంకటేశ్వర్లు తదితర భక్త బృందం ఆధ్వర్యంలో అమ్మవారి సేవకులు పాల్గొన్నారు

# గురుకుల పాఠశాలకు విద్యార్థినుల మృతి బాధాకరం



**గుంటూరు, మేజర్ న్యూస్**

కురుపాంలోని బాలికల గురుకులంలోని విద్యార్థినులు అనారోగ్యానికి గురైన విషయం తెలిసి బాధపడ్డానని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ ఆవేదన వ్యక్తం చేశారు. అక్కడ నెలకొన్న పరిస్థితిపై జిల్లా అధికారులు, వైద్యుల నుంచి వివరాలు తీసుకున్నాను. అక్కడి పిల్లలు కామెర్లు, సంబంధిత లక్షణాలతో అనారోగ్యానికి గురైనట్లు తెలిపారు. కొద్ది రోజులుగా అనారోగ్యంతో ఉన్న ఇద్దరు విద్యార్థినులు వేర్వేరు రోజుల్లో ఇంటి దగ్గర ఒకరు, మరొకరు ఆసుపత్రిలో మృతి చెందినట్లు వివరించారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియచేస్తున్నాను. విశాఖపట్నం కేజీహెచ్ లో 37 మంది విద్యార్థినులకు చికిత్స అందిస్తున్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న విద్యార్థినులకు మెరుగైన చికిత్స అందించే బాధ్యతను కూటమి ప్రభుత్వం తీసుకొంటుంది. అదనపు వైద్య, ఆరోగ్య సిబ్బందిని ఏర్పాటు చేసుకొని నిరంతరం వారి ఆరోగ్య పరిస్థితిని పరీక్షించాలని అధికారులకు స్పష్టం చేయడమైనది. త్వరలో కురుపాం వెళ్ళి గురుకులంలో పరిస్థితిని పరిశీలిస్తానని డిప్యూటీ సిఎం పవన్ అన్నారు.

## నేడు స్వచ్ఛ ఆంధ్ర అవార్డుల ప్రదానం

**పల్నాడు జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా**

**పల్నాడు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆధ్వర్యంలో 06 అక్టోబర్ 2025 (సోమవారం)న స్వచ్ఛ ఆంధ్ర అవార్డుల ప్రదానోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా తెలిపారు. జిల్లా స్థాయి కార్యక్రమం- టౌన్ హాలులో మధ్యాహ్నం 4 గంటలకు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర (సస) కార్యక్రమాల కింద స్వచ్ఛత కార్యకలాపాలకు చేసిన ప్రశంసనీయమైన పనిని గుర్తించడానికి ఈ అవార్డులు ఉద్దేశించబడ్డాయన్నారు. జిల్లా స్థాయిలో స్వచ్ఛ ఆంధ్ర అవార్డులు పొందినవారు ఈ కార్యక్రమంలో పాల్గొని అవార్డులను స్వీకరించాలని సూచించారు.

## తురకపాలెంలో ఆగని చావులు

**గుంటూరు, మేజర్‌న్యూస్ :** గుంటూరు రూరల్ మండల పరిధిలోని తుకపాలెంలో మరణాలు ఇంకా ఆగలేదు. తాజాగా ఆదివారం జ్వరంతో చల్లా కృష్ణ వేణి అనే మహిళ మృతిచెందింది. ఈమె బీసీ కాలనీలో ఉంటోంది. కృష్ణవేణి 10 రోజుల నుంచి జ్వరంతో బాధపడుతోంది. వంటిపై గడ్డలు రావడంతో చికిత్స కోసం ప్రైవేట్ హాస్పిటల్స్ చుట్టూ తిరిగింది. అయినా ఫలితం లేకపోవడంతో మంగళగిరి, విజయవాడ ప్రాంతాల్లో ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లింది. రెండురోజుల క్రితం గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చేరింది. జ్వరం ఎంతకీ తగ్గకపోవడంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం మధ్యాహ్నం మృతి చెందింది. మెలోడిస్ వ్యాధి కారణంగానే కృష్ణవేణి మృతి చెందినట్లు ఆసుపత్రి వైద్యులు చెబుతున్నారు. దీంతో మళ్లీ అధికారులు అప్రమత్తమయ్యారు. కృష్ణవేణి మృతి వార్త తెలుసుకున్న తురకపాలెం గ్రామస్తులు మళ్లీ భయాందోళనకు గురయ్యారు. రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టిస్తున్న ఈ మరణాలు ఎప్పకి ఆగేనోనని స్థాని ప్రజలు వాపోతున్నారు.

## ఎన్‌సిసితో విద్యార్థులకు క్రమశిక్షణ



**గుంటూరు, మేజర్ న్యూస్ :** ప్రాథమిక సైనిక శిక్షణ అందిస్తూ సమాజంపట్ల వారికి ఉన్న బాధ్యతను నెరవేర్చే విధంగా విద్యార్థులకు ఒక క్రమశిక్షణాయుతమైన జీవితాన్ని అలవర్చేందుకు నేషనల్ క్యాడెట్‌కార్ప్స్ ఎంతో తోడ్పడుతుందని ఏపీ ట్రేక్ అండ్ ట్రేక్ మేనేజర్ కల్నల్ సుదాన్ష్ దుబే అన్నారు. గత వారం రోజులుగా ఆర్‌విఆర్ అండ్ జెసి ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్‌సిసి క్యాడెట్లకు నిర్వహించిన ట్రేక్ క్యాంప్ ఆదివారం ముగిసింది. ముగింపు సభలో కల్నల్ సుదాన్ష్ దుబే మాట్లాడుతూ ఏపీ, తెలంగాణ డైరెక్టరేట్‌లోని 9 గ్రూపులకు సంబంధించిన 510 మంది ఎన్.సి.సి క్యాడెట్లు పాల్గొన్న ఈట్రేక్ క్యాంపులో కోటప్పకొండ, కొండవీడు, విజయవాడ కొండపల్లి ప్రాంతాలలో ఎన్‌సిసి క్యాడెట్స్ ట్రెక్కింగ్ నిర్వహించారని తెలిపారు. ఆర్మీలో సిబ్బంది కొరతను తీర్చే లక్ష్యంతో ఇండియన్ డిఫెన్స్ యాక్ట్ 1917 కింద 1948లో ఎన్‌సిసి ఏర్పడిందని చెప్పారు. పాఠశాల స్థాయి నుండి కళాశాల విద్యార్థులకు ఎన్‌సిసి శిక్షణ అందించటం జరుగుతుందని తెలిపారు. ఎన్‌సిసి ఒకవ్యక్తిని క్రమశిక్షణలో నడిపేందుకు ఎంతో ఉపయోగపడుతుందని, దేశం పట్ల, సమాజం పట్ల బాధ్యతను గుర్తు చేస్తూ సమాజానికి సేవ చేయాలనే భావాన్ని పెంపొందిస్తుందని చెప్పారు. అనంతరం ఎన్‌సిసి క్యాడేట్స్ సాంస్కృతిక కార్యక్రమాలతో సందడి చేశారు. క్యాడెట్స్‌కు వసతి సౌకర్యం కల్పించి పూర్తిస్థాయిలో తోడ్పాటు అందిస్తున్న కళాశాల యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ క్యాంప్ కమాండెంట్ కల్నల్ ఉదయ్‌కుమార్, ఎన్‌సిసి సిబ్బంది పాల్గొన్నారు.

## రొమ్ము క్యాన్సర్‌పై అవగాహన అవసరం

(మొదటి పేజీ తరువాయి)

పడకుండా దూరంగా ఉండాలని ప్రముఖ సినీనటి హెబ్బా పటేల్ అన్నారు. అనంతరం వైద్యశాల సందర్శించి సంతోషాన్ని వ్యక్తం చేస్తూ కిమ్స్ చక్ర వైద్యులు చేస్తున్న సేవలను కొనియాడారు. 150 పడకల తో సువిశాల ప్రాంగణంలో వైద్యశాలను నిర్మించామని, వైద్యులు ఎప్పుడు అందుబాటులో ఉంటారని, 24 గంటలు ఎవరికి ఎటువంటి సలహాలు సూచనలు కావాలన్నా అందుబాటులో ఉంటామని కిమ్స్ చక్ర కాన్సర్ సెంటర్ వైద్యులు తెలిపారు. మహిళలు రొమ్ము లో వచ్చే గడ్డలపై అవగాహన కలిగి ఉండడంతో పాటు అప్రమత్తంగా ఉండాలని గుంటూరు నగర పాలక సంస్థ డిప్యూటీ మేయర్ సజీల అన్నారు. కిమ్స్ చక్ర క్యాన్సర్ సెంటర్ వైద్య బృందంలోని డాక్టర్ రామ్ కందుల, డాక్టర్ మహతి, డాక్టర్ శ్రీఫణి, డాక్టర్ సుమన్, డాక్టర్ చంద్రశేఖర్,డాక్టర్ యశ్వంత్, డాక్టర్ ప్రియదర్శిని, డాక్టర్ హరీష్, డాక్టర్ రాకేష్ ఆసుపత్రి సిబ్బంది కార్యక్రమంలో పాల్గొనగా, సిమ్స్ నర్సింగ్ విద్యార్థులు, సిబార్ డెంటల్ కళాశాల విద్యార్థులు చురుకుగా పాల్గొని, ప్రజలకు క్యాన్సర్ అవగాహన కలిగించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

## నేడు జిల్లా స్థాయిలో స్వచ్ఛ ఆంధ్ర అవార్డుల బహూకరణ

(మొదటి పేజీ తరువాయి)

(ఒక లక్ష నుండి మూడు లక్షల జనాభా కేటగిరి)

- స్వచ్ఛ గ్రామ సంఘం కేటగిరీలో పొన్నూరు మండలం ములుకుదురు గ్రామం
- స్వచ్ఛ అంగన్వాడి కేంద్రాలలో జొన్నలగడ్డ మెయిన్ అంగన్వాడి
- స్వచ్ఛ రైతు బజార్ కేటగిరీలో చుట్టుగుంట రైతు బజార్

**జిల్లాస్థాయి బహుమతులు**

- స్వచ్ఛ మున్సిపాలిటీ విభాగంలో పొన్నూరు మున్సిపాలిటీ

**ఉత్తమ స్వచ్ఛత వారియర్స్ (పారిశుద్ధ్య కార్మికులు)**

- గుంటూరు నగరపాలక సంస్థకు చెందిన కల్లా సుమలత
- తెనాలి మున్సిపాలిటీకి చెందిన కత్తి దుర్గాప్రసాద్
- పొన్నూరు మున్సిపాలిటీకి చెందిన వడ్డాది శ్రీనివాసరావు
- మంగళగిరి తాడేపల్లి మున్సిపాలిటీకి చెందిన టి శివకోటేశ్వరరావు, డి రాము

**ఉత్తమ స్వచ్ఛత గ్రీన్ అంబాసిడర్స్**

- చేబ్రోలు గ్రామపంచాయతీకి చెందిన నల్లపాటి రాఘవమ్మ
- నందివెలుగు గ్రామపంచాయతీ చెందిన కాబోటు సాల్మన్ రాజు
- వెంగళాయ పాలెం గ్రామపంచాయతీకి చెందిన చింతపల్లి జ్యోతి
- తుమ్మలపాలెం గ్రామపంచాయతీకి చెందిన ఉయ్యాల శివపార్వతి
- దుగ్గిరాల గ్రామపంచాయతీకి చెందిన పోకూరి రూప

**స్వచ్ఛత అంగన్వాడీలు**

- మంగళగిరి తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఆంజనేయ కాలనీ అంగన్వాడి కేంద్రం
- గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో వెంకట్రావుపేట అంగన్వాకేంద్రం
- మేడికొండూరుకు చెందిన మేడికొండూరు అంగన్వాడి కేంద్రం లితెనాలికి చెందిన కొలకలూరు అంగన్వాడి కేంద్రం

**ఉత్తమ స్వచ్ఛత ప్రభుత్వ కార్యాలయాలు**

- పశ్చిమ గుంటూరులో ఏపీ సీపీడీసీఎల్ కార్యాలయం
- జిల్లా పరిషత్ గ్రామీణ నీటి సరఫరా విభాగం కార్యాలయం

**ఉత్తమ స్వచ్ఛత పరిశ్రమలు (భారీ/ మధ్య తరహా)**

- గుంటూరుకు చెందిన హిందుస్థాన్ కోకోకోలా బెవరేజెస్ ప్రైవేట్ లిమిటెడ్

**ఉత్తమ స్వచ్ఛత పరిశ్రమలు (ఎం.ఎస్.ఎం.ఇ)**

- గుంటూరుకు చెందిన ఎస్ఎల్‌జి కుమార్ ఇంజనీరింగ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్
- భారతి కన్స్యూమర్ కేర్ ప్రొడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్

**ఉత్తమ స్వచ్ఛ ఆసుపత్రులు**

- మంగళగిరి తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని లాల్ బహుదూర్ నగర్ లో ఉన్న అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్
- పొన్నూరు సామాజిక ఆరోగ్య కేంద్రం లివట్టిచెరుకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం

**స్వచ్ఛ పాఠశాలలు**

- గుంటూరు పట్టణం ఆర్ నగర్ లో ఉన్న పీఎం సిహెచ్ స్కూల్
- ఏటి అగ్రహారంల ఉన్న ఎస్.కె బిఎంఎం సిహెచ్ స్కూల్
- మంగళగిరి మండలం నూతక్కి లో ఉన్న జిల్లా పరిషత్ హై స్కూల్
- ఎం పి ఎల్ హెచ్ స్కూల్, డబ్ల్యూ సి లితెనాలి మండలం నందివెలుగు జిల్లా పరిషత్ హై స్కూల్

**ఉత్తమ స్వచ్ఛ గ్రామ పంచాయతీలు**

▸ చేబ్రోలు, ▸ దుగ్గిరాల, ▸ తుమ్మపాలెం (ప్రత్తిపాడు), ▸ నందివెలుగు (తెనాలి), ▸ పేరేచర్ల (మేడికొండూరు)

**ఉత్తమ స్వచ్ఛ స్లామ్ లెవెల్ ఫెడరేషన్**

- సందిగుంట మహిళా స్లమ్ సమాఖ్య (గుంటూరు)
- అంబేద్కర్ కాలనీ మహిళ స్లమ్ సమాఖ్య (పొన్నూరు)
- సిద్ధి వినాయక నగర్ మహిళా స్లమ్ సమాఖ్య (పొన్నూరు)

**ఉత్తమ స్వచ్ఛ గ్రామ సంఘాలు**

▸ చిన్న పాలెం (దుగ్గిరాల), ▸ వల్లభాపురం (కొల్లిపర), ▸ పొన్నెకల్లు (తాడికొండ), ▸ లేమల్లెపాడు (వట్టిచెరుకూరు)

**ఉత్తమ స్వచ్ఛ ఎన్జీవో**

- కమ్యూనిటీ & రూరల్ డెవలప్మెంట్ సొసైటీ, ఎన్జీవోస్ కాలనీ, గుంటూరు
- జిల్లా అర్బన్ సమాఖ్య, మెప్మా, గుంటూరు నగర పాలక సంస్థ

**ఉత్తమ స్వచ్ఛ హాస్టల్**

▸ సాంఘీక సంక్షేమ బాలుర వసతి గృహం, ఎల్.ఎం.హెచ్ కాంపౌండ్, గుంటూరు ▸ ప్రభుత్వ బిసి బాలికల వసతి గృహం, గుంటూరు ▸ పోస్ట్ మెట్రిక్ బాలికల వసతి గృహం, మైనారిటీ సంక్షేమం, ఆనందపేట, గుంటూరు


- ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలికల వసతి గృహం, గుంటూరు

**ఉత్తమ స్వచ్ఛ గురుకుల పాఠశాల,**

డా.బి.ఆర్. అంబేద్కర్ బాలుర గురుకులం, అడవి తక్కెళ్ళపాడు, గుంటూరు గ్రామీణ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, అవార్డు గ్రహీతలు, ప్రజలు పాల్గొంటారని చెప్పారు.

# పరిపూర్ణ వ్యక్తిత్వానికి ఎన్.సి.సి దోహదం : కల్నల్ సుధా సుధాన్ష్ దూబే





**గుంటూరు రూరల్ మేజర్ న్యూస్ :** ప్రాథమిక సైనిక శిక్షణ అందిస్తూ సమాజం పట్ల వారికి ఉన్న బాధ్యతను నెరవేర్చే విధంగా విద్యార్థిని విద్యార్థులకు ఒక క్రమశిక్షణ కరమైన జీవితాన్ని అలవర్చేందుకు నేషనల్ క్యాడెట్ కార్ప్స్ ఎంతో తోడ్పడుతుంది అని ఏపీ ట్రేక్ మేనేజర్ కల్నల్ సుదాన్ష్ దుబే పేర్కొన్నారు. గతవారం రోజులుగా స్థానిక ఆర్.వి.ఆర్ అండ్ జె.సి ఇంజనీరింగ్ కళాశాల నందు ఎన్.సి.సి విద్యార్థులకు ఏపీ ట్రేక్ క్యాంప్ నిర్వహించారు. ఈ క్యాంప్ ముగింపు కార్యక్రమం ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమానికి ట్రేక్ మేనేజర్ ఏపీ ట్రేక్ ఎఎఎ కల్నల్ సుదాన్ష్ దుబే ముఖ్యఅతిథిగా పాల్గొనారు. ఏపీ తెలంగాణ డైరెక్టరేట్ లోని 9 గ్రూపులకు సంబంధించిన 510 మంది ఎన్.సి.సి విద్యార్థినీలు పాల్గొన్న ఈ ట్రేక్ క్యాంపులో కోటప్పకొండ, కొండవీడు, విజయవాడ కొండపల్లి ప్రాంతాలలో ఎన్.సి.సి క్యాండేట్స్ ట్రేకింగ్ నిర్వహించడం జరిగింది. అనంతరం ఏర్పాటు చేసిన ముగింపు కార్యక్రమంలో వారు మాట్లాడుతూ భారతదేశంలో 1948లో ఎన్‌సిసి ఏర్పడింది అని ఆర్మీలో సిబ్బంది కొరతను తీర్చే లక్ష్యంతో ఇండియన్ డిఫెన్స్ యాక్ట్ 1917 కింద దీనిని రూపొందించడం జరిగిందని ముఖ్యంగా దేశంలోని పాఠశాల స్థాయి నుండి కళాశాల లో చదివే వివిధ రకాల విద్యార్థిని విద్యార్థులకు ఎన్.సి.సి. శిక్షణ అందించటం జరుగుతుందని తెలిపారు. అడ్వెంచర్స్ ద్వారా విద్యార్థులలో పోటీతత్వం పెంపొందించడమే కాకుండా ద్వారా శారీరకంగా మానసికంగా అభివృద్ధి చెందటానికి అవకాశం ఉంటుందని అన్నారు. ముఖ్యంగా ఎన్.సి.సి. ని సెకండ్ లైన్ ఆఫ్ డిఫెన్స్ గా అభివర్ణిస్తారని అటువంటి అత్యున్నత గుర్తింపు కలిగిన ఎన్.సి.సి. ద్వారా అన్ని రకాల అంశాలను కూడా నేర్చుకోవడానికి అవకాశం ఉంటుందని అన్నారు. ఈ ఎన్.సి.సి ద్వారా శిక్షణ పొందిన విద్యార్థులు దేశంలోని వివిధ ప్రాంతాల యొక్క సామాజిక సాంస్కృతిక అంశాలను పై అవగాహన పెంపొందించు కోవటమే కాకుండా దేశం పట్ల తమ యొక్క బాధ్యతను గుర్తు చేస్తూ అందరం సమానమనే భావాన్ని పెంపొందించి పరిపూర్ణమైన వ్యక్తిగా నిలబడేందుకు ఎన్.సి.సి. తోడ్పాటు అందిస్తుందని తెలిపారు. అనంతరం ఎన్.సి.సి క్యాండేట్స్ చే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అన్ని వసతులతో ఎన్.సి.సి ఏపీ ట్రేక్ ఎఎఎ క్యాంపుకు అవసరమైన అన్ని సౌకర్యాలను తోపాటు వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఎన్.సి.సి క్యాండేట్స్ కు వసతి సౌకర్యం కల్పించి పూర్తిస్థాయిలో తోడ్పాటు అందిస్తున్న ఆర్.వి.ఆర్ అండ్ జె.సి కాలేజీ యాజమాన్యం కళాశాల అధ్యక్షులు డా. రాయపాటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు జాగర్లమూడి మురళీమోహన్, డా. జగదీష్ కె. మద్దినేని, సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ రాయపాటి గోపాల్ కృష్ణ, ట్రెజర్ కొండబోలు కృష్ణ ప్రసాద్, కళాశాల ప్రిన్సిపాల్ డా. కొల్లా శ్రీనివాస్, ఆర్ & డి డైరెక్టర్ డా. క. రవీంద్ర, కళాశాల డైరెక్టర్ ఫైనాన్స్ & అడ్మినిస్ట్రేషన్ డా. ఎన్.వి. శ్రీనివాస రావు, మరియు సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ క్యాంప్ కమాండెంట్ కల్నల్ ఉదయ్ కుమార్, ఎన్.సి.సి. సిబ్బంది పాల్గొన్నారు.

# వికలాంగుడైన బెజ్జం ప్రసాద్ ను పరామర్శించి ఆర్థిక సాయం చేసిన ఎమ్మెల్యే



**నరసరావుపేట మేజర్ న్యూస్ :**

ఆదివారం నరసరావుపేటలో పెద్ద చెరువు 1వ లైన్ , 25 వ వార్డుకు చెందిన బెజ్జం ప్రసాదు కి ఆరోగ్య పరిస్థితులు సరిలేనందు వలన, రోడ్డు ప్రమాదవశాత్తు వికలాంగుడైన బెజ్జంకి ప్రసాద్ ను పరామర్శించి ఆర్థిక సాయం చేసిన నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు శాలివాహన కార్పొరేషన్ చైర్మన్ ఈశ్వర్ పేరేపి, పల్నాడు జిల్లా శాలివాహన అధ్యక్షులు నడికుడి వెంకటేశ్వర్లు, జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గా గణేష్, క్లస్టర్ ఇన్చార్జి కావూరి శ్రీనివాస రావు ఈ సహాయ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# విద్య సమాజాభివృద్ధికి దోహదపడాలి

**– అడిషనల్ యస్ పి హనుమంతు**






**గుంటూరు, మేజర్ న్యూస్ :** విద్యార్థులు లోకహితమైన విద్యను అభ్యసించి సమాజాభివృద్ధికి తోడ్పడాలని అడిషనల్ యస్ పి హనుమంతు తెలిపారు. ఈనెల 5వ తేదీన గుంటూరు లోని ఏసి కళాశాల అసెంబ్లీ మందిరంలో మానవత ఆధ్వర్యంలో జరిగిన విద్యార్థుల సమ్మేళనం ను ఉద్దేశించి ప్రసంగించారు. సభకు మానవత చైర్మన్ పావులూరి రమేష్ అధ్యక్షత వహించారు. అడిషనల్ యస్ పి హనుమంతు ప్రసంగిస్తూ క్రమశిక్షణతో, సంస్కారంతో కూడిన విద్యను విద్యార్థులు అధ్యయనం చేస్తూ విజ్ఞానవంతమైన భారతదేశాన్ని సాధించాలన్నారు. యువ సంపద గల భారతదేశంలో నైపుణ్యాలతో మానవ వనరులను అభివృద్ధి చేసుకుంటే వేగంగా అభివృద్ధి చెందుతుందన్నారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉండి శారీరకంగా, మానసికంగా విద్యార్థులు అభివృద్ధి పదాన పయనించాలన్నారు. ఎన్ఎంఎం ఎస్ శిక్షణ శిబిరానికి హాజరైన 600 మంది విద్యార్థులకు 500 పేజీలతో కూడిన స్టడీ మెటీరియల్ పుస్తకాలను ఉచితంగా పంపిణీ చేశారు. గుంటూరు జిల్లా పౌర సరఫరా శాఖాధికారి కె. శ్రీనివాస్ ప్రసంగిస్తూ విద్యార్థులు సమయ పాలన పాటిస్తూ ఇష్టపడి చదివి అత్యున్నత స్థాయికి ఎదగాలన్నారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ఎన్ఎంఎంఎస్ స్కాలర్ షిప్ లను శిక్షణ పొందుతున్న విద్యార్థులు అత్యధికులు సాధించే విధంగా కృషి చేస్తున్న మానవత సంస్థను అభినందించారు. ఎన్ఎంఎంఎస్ శిక్షణ ద్వారా పోటీ పరీక్షలకు పునాదులు వేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మానవత కార్యదర్శి కె. సతీష్, డైరెక్టర్లు ఉప్పల సాంబశివరావు, చావా లక్ష్మి సామ్రాజ్యం , కృష్ణప్రసాద్, అధ్యక్షులు కోటా శ్రీనివాస్, రిసోర్స్ పర్సన్స్ గేరా ప్రకాష్, ఆది నారాయణ, జగదీష్, బాబు, రెహమాన్, బేతపూడి మంగారావు తదితరులు ప్రసంగించారు.

# నేడు డయల్ యువర్ కమిషనర్



**గుంటూరు మేజర్ న్యూస్ :** నగర ప్రజల స్థానిక సమస్యల పరిష్కారానికి ఉదయం 9:30 నుండి 10:30 గంటల వరకు గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్ చాంబర్ లో డయల్ యువర్ కమిషనర్ (0863-2224202) కార్యక్రమం నిర్వహిస్తున్నామని, అనంతరం "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం కౌన్సిల్ సమావేశ మందిరంలో మధ్యాహ్నం 1 గంట వరకు జిఎంసి విభాగాధిపతులతో కలిసి ప్రజల నుండి నేరుగా అర్జీలు, ఫిర్యాదులు తీసుకుంటామని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు. అవకాశాన్ని నగర ప్రజలు వినియోగించుకోవాల్సిందిగా ఆయన కోరారు.

# బహుముఖ కార్యక్రమాలు చేపడుతున్న కోవిడ్ ఫైటర్స్

**– వల్లంరెడ్డి లక్ష్మణ రెడ్డి, జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు**



**గుంటూరు, మేజర్ న్యూస్ :** యువత ఎక్కడ ఉంటుందో అక్కడ భవిష్యత్తు ఉంటుందని, యువ రక్తంతో నిండిన గుంటూరు కోవిడ్ ఫైటర్స్ చారిటబుల్ ట్రస్ట్ సామాజిక బాధ్యతను భుజాన ఎత్తుకొని బహుముఖ కార్యక్రమాలు నిర్వహిస్తూ ఎందరో కష్టాలను పంచుకోవడం ప్రశంసనీయమని జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణ రెడ్డి పేర్కొన్నారు. ఈ నెల 4వ తేదీ గుంటూరులోని కోబాల్ట్ పేట నందు కోవిడ్ ఫైటర్స్ ఆధ్వర్యంలో అల్లాబక్షు అధ్యక్షతన నిర్వహించిన ఉచిత టైలరింగ్ శిక్షణ ముగింపు కార్యక్రమానికి వల్లంరెడ్డి లక్ష్మణ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై శిక్షణ పొందిన మహిళల అనుభవాలను తెలుసుకుని అభినందించారు. వల్లంరెడ్డి లక్ష్మణ రెడ్డి ప్రసంగిస్తూ మహిళా సాధికారత దిశగా కోవిడ్ ఫైటర్స్ బృంద సభ్యులు సమిష్టిగా చేస్తున్న కృషి అభినందనీయమని పేర్కొన్నారు. మానవత, నేస్తం, రెడ్ క్రాస్, కార్మెల్ సేవా సదన్ లాంటి సేవా సంస్థలు కోవిడ్ ఫైటర్స్ కు తోడ్పాటును అందించడం శుభ పరిణామమని, నగరంలో గల స్వచ్ఛంద సేవా సంస్థలన్నింటినీ ఏకత్రాటిపైకి తీసుకొచ్చి సేవా కార్యక్రమాల పరిధిని మరింత విస్తృత పరిచి, వాటి బలోపేతానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. కేవలం గుంటూరుకి మాత్రమే కాకుండా దేశానికే గర్వకారణంగా కోవిడ్ ఫైటర్స్ ఎదగాలని ఆశీస్సులు అందజేశారు.

కార్మెల్ సేవా సదన్ వ్యవస్థాపకులు జాక్ క్లమాకస్ (గోతాల స్వామి) ప్రసంగిస్తూ మానవత్వం లేని సమాజం మానవ మనుగడకు ప్రమాదకరమని, సమాజంలో ఇంకా మానవత్వం బ్రతికే ఉందని కోవిడ్ ఫైటర్స్ లాంటి సంస్థలు దృఢపరుస్తున్నాయని పేర్కొన్నారు. పిల్లల్లో సామాజిక బాధ్యతను పెంపొందించే దిశగా ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కృషి చేయాలని కోరారు.

పట్టాభిపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ జి. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఆర్థికంగా వెనుకబడిన మహిళలకు టైలరింగ్ లో శిక్షణ ఇప్పించి, వాళ్లకు ఉచితంగా కుట్టు మిషన్లు పంపిణీ చేయడం మహత్తర కార్యక్రమమని, ఈ మహత్కార్యంతో శాశ్వత పరిష్కారం లభించి మహిళలు తమ కాళ్ళపై తాము నిలబడగలరని పేర్కొన్నారు. బ్రైట్ హారిజన్స్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఎం.కె.ఎస్ మొహిద్దిన్ మాట్లాడుతూ విద్య, ఉపాధి, సాధికారత కొరకై తమ సంస్థ పనిచేస్తుందని, కోవిడ్ ఫైటర్స్ తో జత కలిసి చేసే సమిష్టి ప్రయత్నాల ద్వారా మెరుగైన భవిష్యత్తుని నిర్మించగలమనే ఆశాభావాన్ని వ్యక్తపరిచారు. హోప్ విన్ హాస్పిటల్స్ వైద్యురాలు డాక్టర్ షమా సుల్తానా ప్రసంగిస్తూ మహిళలు వృత్తిపరంగా రాణించేందుకు కోవిడ్ ఫైటర్స్ చేస్తున్న కృషికి తమ తోడ్పాటును అందజేస్తున్నట్టు తెలిపారు. నేస్తం సహ వ్యవస్థాపకులు టి. ధనుంజయ రెడ్డి ప్రసంగిస్తూ మహిళా సాధికారత ఆర్థిక అంశాలతో పాటు సామాజిక, సాంస్కృతిక, రాజకీయ, ఆరోగ్య అంశాలను మెరుగ్గా ప్రభావితం చేస్తుందని తెలిపారు.

కార్యక్రమం అనంతరం శిక్షణ పొందిన మహిళలకు సర్టిఫికెట్లు అందజేసి, అర్హులైన మహిళలకు 25 నూతన కుట్టు మిషన్లను ఉచితంగా పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో ముంతాజ్ బేగం, సి.ఎం బాజీ, సబ్ ఇన్స్పెక్టర్ (రైల్వేస్) గీతిక, చైల్డ్ హార్ట్ ఫౌండేషన్ ప్రతినిధి డాక్టర్ టి చంద్రశేఖర్ రెడ్డి, మానవత కార్యదర్శి కె. సతీష్, జవహర్ స్కూల్ ప్రిన్సిపాల్ కుమారి, రమణ, ముజీబ్, ఫైసుద్దీన్, టోపీ బాబు తదితర కోవిడ్ ఫైటర్స్ సిబ్బంది పాల్గొని ప్రసంగించారు.

# మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోండి

**– ఈనెల 6వ తేదీన కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహణ**

**– జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి**



**నరసరావుపేట మేజర్ న్యూస్ :** మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కృతికా శుక్ల తెలిపారు. అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునన్నారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి Meekosam.ap.gov.in (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహణ జరుగుతుంది. సోమవారం కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్లోని ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందజేయాలన్నారు. అర్జీదారులు గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించిన స్లిప్పును తీసుకురావాలని సూచించారు. సమస్య పరిష్కారమైనప్పుడు ఫోన్ కి మెసేజ్ వస్తుందని, అర్జీదారులు వారి ఫోన్ ను చెక్ చేసుకోవాలన్నారు. నోటీసులు, ఎండార్స్మెంట్ ను వాట్సఅప్ లో పంపిస్తున్నామని, ఎండార్స్మెంట్ బై రిజిస్టర్ పోస్ట్ మీరు ఇస్తున్న అడ్రస్ కు పంపిస్తున్నామన్నారు. అర్జీ ఇచ్చేటప్పుడు దానిని కరెక్ట్ గా దానిని పూరించాలన్నారు. రిపీటెడ్ అర్జీదారులు పాత రసీదును తీసుకురావాలన్నారు. జిల్లా ప్రజలు పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఉపాధ్యాయుల
# సాంస్కృతిక పోటీల బ్రోచర్ ఆవిష్కరిస్తున్న కమిటీ సభ్యులు



**నరసరావుపేట మేజర్ న్యూస్ :** పల్నాడు బాలోత్సవం పిల్లల (2023, 2024) పండుగలకు రాష్ట్ర స్థాయిలో గుర్తింపు లభించిందని అదే స్ఫూర్తితో ఈ ఏడాది పల్నాడు బాలోత్సవం కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి ఉపాధ్యాయుల సాంస్కృతిక పోటీలు నిర్వహించేందుకు కమిటీ నిర్ణయించినట్లు పల్నాడు బాలోత్సవాల అధ్యక్షులు ఈశ్వర్ ఇంజనీరింగ్ కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ షేక్ మస్తాన్ షరీఫ్, ప్రధాన కార్యదర్శి కట్టా కోటేశ్వరరావు తెలిపారు. కోటప్పకొండ రోడ్డులోని పల్నాడు విజ్ఞాన కేంద్రంలో ఆదివారం ఉపాధ్యాయుల రాష్ట్రస్థాయి సాంస్కృతిక పోటీల బ్రోచర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కట్టా కోటేశ్వరరావు మాట్లాడుతూ ప్రపంచీకరణ నేపథ్యంలో ఉపాధ్యాయులు విద్యార్థులతో పాటు 4 గోడలకే పరిమితం కాకుండా వారిలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడం పిల్లలను అర్థం చేసుకునేలా ఉపాధ్యాయులను తీర్చిదిద్దడం, సృజనాత్మకతను నింపడం కోసం రాష్ట్ర స్థాయి ఉపాధ్యాయ పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులు ఒత్తిడిని ఎదుర్కొంటున్నారని ఒత్తిడిని అధిగమించేందుకు ఇటువంటి పోటీలు దోహదం చేస్తాయన్నారు. షేక్. మస్తాన్ షరీఫ్ మాట్లాడుతూ పల్నాడు బాలోత్సవం పిల్లల పండుగ కార్యక్రమాల నిర్వహణలో ఉపాధ్యాయుల ఆసక్తిని గమనించి రాష్ట్ర స్థాయి ఉపాధ్యాయ సాంస్కృతిక పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. వచ్చే నెల 8,9 తేదీలలో పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేట పట్టణం ఎస్ఎస్ఎన్ కళాశాల ప్రాంగణంలో నిర్వహించ తలపెట్టిన ఉపాధ్యాయ సాంస్కృతిక పోటీలు విజయవంతంగా నిర్వహిస్తామన్నారు. ప్రతి ఒక్కరిలో కళ దాగి ఉంటుందని ప్రదర్శించేందుకు, ప్రతిభ చాటేందుకు ప్రోత్సహించే వారు, వేదికలు లేక కళలు అంతరించిపోతున్నాయన్నారు. కళలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆనందం ఆహ్లాదానికే కాకుండా సమాజాన్ని ప్రభావితం చేస్తాయన్నారు. స్వాతంత్రోద్యమ కాలంలో నాటకాలు ఆయా కళలు ప్రజలలో పోరాట స్ఫూర్తి నింపాయన్నారు. పల్నాడు బాలోత్సవం పిల్లల పండుగలో కానీ, రాష్ట్ర స్థాయి ఉపాధ్యాయ సంస్కృతి పోటీలలో కానీ భారతీయ సంస్కృతీ సంప్రదాయాలు ప్రతిబింబించేలా అంతరించిపోతున్న కళలకు జీవం పోసేలా రూపకల్పన చేసి ఆవిష్కరించేందుకు వేదికలు ఏర్పాటు చేస్తున్నామన్నారు ఉపాధ్యాయ సాంస్కృతిక పోటీల గౌరవ సలహాదారుడు, శ్రీకృష్ణ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ కొల్లి బ్రహ్మయ్య మాట్లాడుతూ ఉపాధ్యాయ రాష్ట్ర స్థాయి సంస్కృతిక పోటీల నిర్వహణకు రూపకల్పన చేసిన పల్నాడు బాలోత్సవం కమిటీ సభ్యులను అభినందించారు. నేటి ఉపాధ్యాయులంతా నాటి విద్యార్థులేనని విద్యార్థి దశలో అనేక సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొన్న ఉపాధ్యాయులు అనేక మంది ఉన్నారని ఉద్యోగాలు సాధించిన తర్వాత ఆయా కళల ప్రదర్శనకు సమయం లేకపోవడం ఉరుకుల పరుగుల జీవితంలో వారిలో దాగి ఉన్న కళలు వారిలోనే అంతరించిపోతున్నాయన్నారు. ఇటువంటి పోటీల ద్వారా ఉపాధ్యాయులు ఒకసారి విద్యార్థి దశలోకి వెళ్లి పోటీలలో పాల్గొని విద్యార్థులకు ఆదర్శంగా ఉండాలన్నారు. ఉపాధ్యాయ సాంస్కృతిక పోటీల విజయవంతం చేసేందుకు తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని కమిటీ సభ్యులకు భరోసా ఇచ్చారు ఉపాధ్యాయ సాంస్కృతిక పోటీల కమిటీ అధ్యక్ష, కార్యదర్శిలు టి.అంజిరెడ్డి, గౌస్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొనేలా రూపకల్పన చేసి తమ కళలను ఆవిష్కరింప చేసేందుకు అవకాశం కల్పిస్తున్నామన్నారు. పల్నాడు బాలోత్సవాల కమిటీ సభ్యులు సలహాలు సూచనలతో కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కృషి చేస్తామన్నారు. పోటీలో పాల్గొనదలచిన ఉపాధ్యాయులు సెల్ నెం. 9866562260, 9949809821, 9390070555, 9848498714, 9866625339, 9966877574 నందు లేదా palnadubaoltsavam@gmail.com నందు సంప్రదించాలన్నారు. వెబ్సైట్ ద్వారా ఇప్పటికీ 300 మందికి పైగా ఉపాధ్యాయులు పేర్లను నమోదు చేసుకున్నారని ఈ నెల 26 వ తేదీ లోగా ఉపాధ్యాయులు తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. దూర ప్రాంతాల నుండి వచ్చే ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులకు వసతి భోజన సౌకర్యం కల్పిస్తున్నామన్నారు. సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని అటువంటి ఉపాధ్యాయులు కళలు ప్రతి ఒక్కరికి అర్థమయ్యే రీతిలో ఆవిష్కరింపజేసే నైపుణ్యం దాగి ఉంటుందన్నారు. మొదటి రోజు శాస్త్రీయ నృత్యం, నాటికలు, దేశభక్తి గీతాలు, బుర్రకథలు, ముచ్చటగా మూడు నిమిషాలు, 2వ రోజు జానపద నృత్యం, ఏకపాత్రాభినయం, మైమ్, కోలాటం, పద్యాలు కవితల పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో పల్నాడు బాలోత్సవాల కమిటీ సభ్యులు ఎం మోహనరావు, ఎం సాంబశివరావు,ఏ భాగేశ్వరి దేవి నెల్లూరి బ్రహ్మయ్య, కోయ రామారావు,కామినేని రామారావు, షేక్. మస్తాన్వలి తదితరులు పాల్గొన్నారు.

# రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్

– సిఐ గంగా వెంకటేశ్వర్లు



**గుంటూరు క్రైమ్ మేజర్ న్యూస్ :**
పట్టాభిపురం పోలీస్ స్టేషన్ పరిధిలో రౌడీ షీటర్లకు ఆదివారం సిఐ గంగా వెంకటేశ్వర్లు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పట్టాభిపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్లు ప్రతి ఒక్కరూ పోలీస్ స్టేషన్కు వచ్చి రికార్డుల సంతకం చేసి కనిపించి వెళ్లాలని సీఐ తెలిపారు. రౌడీ షీటర్లు దుశ్చర్యలకు పాల్పడినట్లు మా దృష్టికి వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సిఐ హెచ్చరించారు. రౌడీ షీటర్ల కదలికలు ఎప్పటికప్పుడు పోలీసులు గమనిస్తుంటామని, ఎటువంటి అవాంఛనీయ సంఘటనకు పాల్పడిన సహించేది లేదన్నారు. రౌడీ షీటర్లు సత్ప్రవర్తన కలిగి ఉన్న వారిని గుర్తించి జిల్లా ఎస్పీ ఉక్కులు జిందాల్ దృష్టికి తీసుకువెళ్లి వారిపై ఉన్నటువంటి రౌడీషీట్ను తొలగించేందుకు నాకు చర్యలు తీసుకుంటామని దీనిని గుర్తు పెట్టుకుని ప్రతి ఒక్కరు సత్ప్రవర్తన కలిగి ఉండాలని సిఐ గంగా వెంకటేశ్వర్లు తెలిపారు.

# కూటమి
# సారధ్యంలో సంక్షేమం పరుగులు..!

– ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి



**వెల్దుర్తి మేజర్ న్యూస్ :** సీఎం చంద్రబాబు నాయుడు నేతృత్వంలో రాష్ట్రంలో సంక్షేమాన్ని కూటమి ప్రభుత్వం పరుగులు పెట్టిస్తోందని మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం మండలంలోని మండాది గ్రామంలో మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా పల్లెపండుగ కార్యక్రమంలో భాగంగా మిని గోకులం షెడ్ కు ఎమ్మెల్యే భూమి పూజ చేసి, శాస్త్రోక్తంగా శంకుస్థాపన నిర్వహించారు. అభివృద్ధి, సంక్షేమమే కొలమానంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పనిచేయడం హర్షనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడిలో ప్రసాద్, పంచాయితీ ఏఈ పాశం శ్రీనివాసరెడ్డి, పంచాయతీ సెక్రటరి ప్రసాద్, ఏపీవో రేఖా జ్యోతి, టీడీపీ తెలుగు యువత ఆర్గనైజింగ్ సెక్రటరి కుర్రి శివారెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు గుజ్జుల పాపిరెడ్డి, చిన్నపురెడ్డి అంకిరెడ్డి, అన్నపురెడ్డి రామలింగారెడ్డి, మూల వెంకట చెన్నారెడ్డి, సుంకర కొండా, మూలంరెడ్డి రోశిరెడ్డి, గన్నవరపు గాలయ్య, దేశం లక్ష్మారెడ్డి, గన్నవరపు కేశవ తదితరులు పాల్గొన్నారు.

# ఐజేయూ
# కౌన్సిల్ సభ్యులుగా చందు సుబ్బారావు



**తెనాలి, మేజర్ న్యూస్ :**
ఇండియా జర్నలిస్ట్ యూనియన్ (ఐజేయూ) కౌన్సిల్ సభ్యునిగా తెనాలికి చెందిన సీనియర్ జర్నలిస్టు చందు సుబ్బారావు ఎన్నికయ్యారు. జైపూర్ లో జరుగుతున్న జాతీయ కార్యవర్గ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ నుండి 52 మంది సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు. ఉమ్మడి గుంటూరు జిల్లా నుండి ఆరుగురు ఎన్నిక కాగా తెనాలి నుండి చందు సుబ్బ రావు ఎన్నికయ్యారు. ప్రస్తుతం ఆయన ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ తెనాలి నియోజకవర్గ అధ్యక్షులుగా ఉన్నారు. ఆయన ఐజేయు సభ్యులుగా ఎన్నికవ్వడంతో పలువురు జర్నలిస్ట్ లు ఆయనను అభినందించారు.

# నక్షత్రవనం ప్రారంభోత్సవ
# కార్యాక్రమంలో పాల్గొన్న కలెక్టర్ ఎస్పీ



**నరసరావుపేట మేజర్ న్యూస్ :**
బొప్పూడి గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామీ, శ్రీ చెన్నకేశవ స్వామి, శ్రీ మల్లేశ్వరస్వామి వార్ల దివ్య వనములలో శ్రీ సత్యసాయి సేవ సమితి , దేవాదాయ శాఖ సంయుక్తంగా ఏర్పాటుచేసిన నక్షత్రవనం ప్రారంభోత్సవ కార్యాక్రమంలో పాల్గొన్న పల్నాడు జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా , హైకోర్టు న్యాయమూర్తులు , పల్నాడు జిల్లా ఎస్పీ కృష్ణారావు పాల్గొన్నారు.

# ఓబులేసుపల్లెలో మినీ గోకులం పశువుల షెడ్ భూమిపూజ కార్యక్రమం

**దుర్గి మేజర్ న్యూస్ :**
పల్నాడు జిల్లా దుర్గి మండల పరిధిలోని ఓబులేసు పల్లె గ్రామ నందు ఎన్ ఆర్ ఈ జీ ఎస్ ఉపాధి హామీ పథకం ద్వారా మంజూరు కాబడిన మినీ గోకులం పశువుల షెడ్డు కు భూమిపూజ కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మ నంద రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో దుర్గి మండల ఏపీవో, అధికారులు, ప్రజా ప్రతినిధులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# నేడు చేబ్రోలు
# పంచాయతీకి స్వచ్ఛ అవార్డులు ప్రధానం

**గుంటూరు, మేజర్ న్యూస్ :**



స్వచ్ఛ పంచాయతీ తరుపున అవార్డు అందుకోనున్నకార్యదర్శి శ్రీనివాసరావు, స్వచ్ఛ గ్రీన్ అంబాసిడర్ గా నల్లపాటి రాఘవమ్మ నేడు గుంటూరులో జిల్లాస్థాయి స్వచ్ఛ అవార్డులు అందుకోనున్నారు. స్వచ్ఛ ఆంధ్ర అవార్డు జిల్లా స్థాయి బహుకరణ కార్యక్రమం నేడు గుంటూరు లోని శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో జరుగుతుందని పంచాయతీ కార్యదర్శి కె శ్రీనివాసరావు ఆదివారం తెలిపారు . స్వచ్ఛ గ్రామ పంచాయతీలు విభాగంలో చేబ్రోలు గ్రామపంచాయతీ మరియు స్వచ్ఛ గ్రీన్ అంబాసిడర్ విభాగంలో నల్లపాటి రాఘవమ్మ అవార్డులకు ఎంపిక చేయడం జరిగిందని చెప్పారు . స్వచ్ఛ ఆంధ్ర ప్రోత్సాహక అవార్డులు 2025 కు , స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర (సాసా) కార్యక్రమాల కింద స్వచ్ఛతా కార్యకలాపాలపై చేసిన ప్రశంశనీయ కృషిని గుర్తించడానికి ప్రభుత్వం అవార్డులను ఇవ్వడం జరిగిందని అన్నారు . ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణ, బహిరంగ ప్రదేశాలలో శుభ్రత, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం, ఆర్ ఆర్ ఆర్ (తగ్గించటం, మళ్లీ ఉపయోగించడం, రీసైకిల్), సుస్థిర పద్ధతులలో కొత్త ప్రమాణాలను నిర్ణయించడం తదితర అంశాలలో అవార్డు గ్రహీతలు పని చేయడం జరిగిందని వివరించారు . అవార్డులను మొత్తం 17 కేటగిరీలలో ప్రభుత్వం ఇవ్వడం జరిగిందని చెప్పారు. వివిధ రంగాల్లో అసాధారణ ప్రతిభను గుర్తించడానికి, అన్ని రంగాలలో ఉన్న వారి భాగస్వామ్యం పెంచుటకు స్వచ్ఛ సర్వేక్షణ అవార్డులను ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు .

# బహిరంగంగా మద్యం సేవిస్తే చర్యలు : వెస్ట్ డి.ఎస్.పి అరవింద్

**గుంటూరు జిల్లా క్రైమ్, మేజర్ న్యూస్ :** బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే వారిపై శాఖ పరంగా కఠిన చర్యలు తీసుకుంటామని వెస్ట్ డి.ఎస్.పి కె అరవింద్ అన్నారు. జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ ఉత్తర్వుల మేరకు వెస్ట్ డి. యస్ పి. అరవింద్ ఆదివారం సాయంత్రం సబ్ డివిజన్ పరిధిలో తనిఖీలు నిర్వహించారు. అరండల్ పేట, నగరం పాలెం, పట్టాభిపురం పోలీస్ స్టేషన్ల సిబ్బందితో కలిసి సాయంత్రం సమయంలో బహిరంగంగా మద్యం త్రాగేవారి కోసం డ్రోన్ సహాయంతో తనిఖీ చేసి స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే వారిని అదుపులోనికి తీసుకొని చట్టపరంగా కేసులు నమోదు చేసినారు.



ఏపీ,తెలంగాణాలలో జాబ్ కాలెండర్ త్వరలో....

# జాబ్ కేలండర్‌కు సిద్ధం కండి..!

**ఫలితాలు, కేసులు అంటూ కొంత ఆలస్యం అయిప్పటికినీ ఉభయ తెలుగు రాష్ట్రాలలో ఉద్యోగాలు పొందిన నిరుద్యోగులు సంతోషంలో ఉన్నారు. సాక్షాత్తూ ఉభయ తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులే ఉద్యోగాలకి ఎంపికయిన యువతకి అపాయింట్‌మెంట్ లెటర్స్ ఇస్తుండటం ప్రభుత్వాల ప్రాధాన్యాన్ని తెలియపరుస్తుంది. తెలంగాణాలో గతంలో డిఎస్సీ ఉద్యోగార్థులకు, రీసెంట్‌గా గ్రూప్ వన్ ఉద్యోగార్థులకు సి.ఎం. రేవంత్‌రెడ్డి నియామక పత్రాలు ఇవ్వడం, ఆంధ్రప్రదేశ్‌లో అయితే డి.ఎస్సీకి ఎంపికయిన సుమారు పదహారు వేల ఉద్యోగార్థులకు నారా చంద్రబాబు నాయుడు నియామక పత్రాలు అందజేసారు. ఈ రెండు సంఘటనలు నిరుద్యోగ యువత పట్ల ప్రభుత్వాలు చూపిస్తున్న ఆసక్తిని తెలియజేస్తున్నాయి.**

ఉభయ తెలుగు రాష్ట్రాలలో గత ప్రభుత్వాలు ఇచ్చిన నోటిఫికేషన్స్ ప్రక్రియలను పూర్తి చేసే పనిలో ప్రస్తుత ప్రభుత్వాలున్నాయి. ఈ ప్రక్రియ వేగంగా జరుగుతోంది. తెలంగాణలో తాజాగా గ్రూప్-2 నియామక పత్రాలు కూడా ఇవ్వడానికి రంగం సిద్ధం చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో అయితే 2018 గ్రూప్ వన్ కేసు కోర్టు పరిధిలో ఉంది. ఎంపికైనారు అని చెప్పబడుతున్న వారు ఆల్రెడీ ఉద్యోగాలలో ఉన్నారు. ఇక ఎ.పి. 2023 గ్రూప్-1, గ్రూప్-2 ఫలితాలను కోర్టు అనుమతి ఇచ్చే వరకు వెల్లడించరాదని స్పష్టమయింది. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్‌లో 2023 గ్రూప్‌వన్, గ్రూప్-2 ఉద్యోగార్థులు, ఇటు ఆయా జాబితాలో ఉన్నవారునూ, లేని వారునూ ఇరువురూ తీవ్ర ఉత్కంఠలో ఉన్నారు. ఇది క్లుప్తంగా ఉభయ తెలుగు రాష్ట్రాల పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఎంపిక ప్రక్రియ దశలు.

తెలంగాణ గ్రూప్ వన్ ప్రక్రియ ఆది నుండి జటిలంగా తయారయి, చివరకు నియామక పత్రాలను ఎంపికయిన వారికి ప్రభుత్వం అందించింది. ఇక ఆంధ్రప్రదేశ్‌లో 2023 గ్రూప్-1,2లు కోర్టు అనుమతి కొరకు ఎదురుచూస్తున్నాయి. 2018 గ్రూప్ వన్ పై తీర్పు ఎలా వస్తుందో చూడాలి. ఇవన్నీ గమనిస్తున్న సగటు నిరుద్యోగి భయపడే పరిస్థితి. ఎందుకంటే కాలం, డబ్బు వెచ్చించి కష్టపడి చదివి, చివరకు నోటిఫికేషన్‌లు కోర్టు తలుపులు తడుతుంటే ఎవరిని నమ్మాలో, ఏమి నమ్మాలో తెలియని పరిస్థితి.

అయితే ఉభయ తెలుగు రాష్ట్రాలలోనూ ఫ్రెష్‌గా నోటిఫికేషన్లు వస్తాయని, వస్తే జాబ్ కేలండర్‌ల పరిస్థితి ఏమిటి? అనేది ఉద్యోగార్థులు ఎంతగానో ఆశతో ఉన్నారు. ఎట్టి పరిస్థితులలోనూ 2026 సంవత్సరానికి కేలండర్ ఇస్తామని, అందుకు సంబంధించిన రూట్ షెడ్యూల్‌ని, కసరత్తుని ప్రభుత్వం, జి.ఎడి మరియు ఏపీపీఎస్సీ చేస్తున్నట్లు తెలుస్తుంది. ఈ ప్రయత్నాలను ఎ.పి.కి చెందిన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీలు ముమ్మరంగానే చేస్తున్నారు. ఇందులో భాగంగానే కుదిరితే కేలండర్‌లో లేదా డిశెంబర్ 2025లోపలే గ్రూప్-1 150 పోస్టులతో ఫ్రెష్ నోటిఫికేషన్ ఇవ్వడానికి ఏపీపీఎస్సీ సమాయత్తం అవుతున్నట్లు తెలుస్తున్నది. అంతేకాదు, ఎ.పి. గ్రూప్-1లో ఇంతకు మునుపు ఉన్న ప్రిలిమ్స్‌లోని రెండు పేపర్లను ఒకటి చేయడం, అలానే మెయిన్స్‌లో వేర్వేరుగా ఉన్న క్వాలిఫై



తెలుగు, ఇంగ్లీష్ పేపర్లను కలిపి ఒకే పేపర్ పెట్టేయడం, ఇంతకన్నా మించి అత్యంత ప్రామాణికంగా రోస్టర్ పాయింట్లను రాబోతున్న పరీక్షలకి ముందే ప్రిపేర్ చేయడం... ఇలా ఎలాంటి వివాదాలకు తావు లేకుండా రాబోయే నోటిఫికేషన్‌లను ఇవ్వాలని కూటమి ప్రభుత్వం భావిస్తోంది.

అలానే తెలంగాణా రాష్ట్రంలో 50 వేల ఉద్యోగాలను రాబోయే నోటిఫికేషన్‌లలో ప్రకటించాలని ఆందోళనలు, నిరాహారదీక్షలు జరుగుతున్నాయి. తెలంగాణలో కూడా నూతనంగా జాబ్ కేలండర్ ఇవ్వడానికి కదలికలు జరుగుతున్నాయి. ప్రస్తుతం గ్రూప్ వన్, గ్రూప్-2 నియామకాలు జరుగుతున్నందున ఇవి పూర్తి కాగానే నూతన నోటిఫికేషన్‌లపై తెలంగాణా ప్రభుత్వం ఖచ్చితంగా దృష్టి సారిస్తుంది. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఉన్న ప్రభుత్వాలు మళ్ళీ అధికారంలోకి రావాలని గట్టిగా అనుకుంటున్నాయి. కనుక నిరుద్యోగులకి ఎంతో కొన్ని వందల్లో నైనా ఉద్యోగాలకు వివిధ నోటిఫికేషన్లు ఇస్తారు. ఆశావాదానికి మనం ఖర్చు పెట్టాల్సిన డబ్బు ఏమీ ఉండదు కదా! నెగిటివిటికి ఆరోగ్యం చెడగొట్టుకొని, టెన్షన్ పడి, ఆసుపత్రులకు డబ్బులు కట్టవలసి వస్తుంది కదా!

మొన్న ఆంధ్రప్రదేశ్‌లో డి.ఎస్సీ., జాబులు సాధించిన వారు గత పదెనిమిది సంవత్సరాల నుండి చదువుతున్న వారే కావటం విశేషం. అలాగని డి.ఎస్సీ కొరకు వారు ఒకపక్క ఎదురుచూస్తూనే, మరోపక్క ఖాళీగా కూర్చోకుండా ఎంతో కొంత జీతానికి ప్రయివేటు స్కూల్సులో పాఠాలు చెప్పిన వారే.. గమనించండి. ఇపుడున్న పరిస్థితుల్లో జన్మకో శివరాత్రి అన్నట్లు, పుష్కరానికి పన్నెండేళ్ళు అన్నట్లు గట్టిగా ఓ రెండుసార్లు పోటీ పరీక్ష రాసుకునే ఛాన్స్ వస్తుంది. ఈలోగా వయసు అయిపోతుంది. ఒకవేళ పాలిత ప్రభుత్వాలు దయతలచి పరీక్షలు రాసుకునే ఏజ్‌ని పెంచితే గనక మరో ఛాన్స్ వస్తుంది. అంతే! అందుకని మొదటి ప్రయత్నమే గట్టిగా చేయాలి. మరోసారి మరో నోటిఫికేషన్ వచ్చేనాటికి మన పరిస్థితులు మారిపోతున్నాయి. పెళ్ళిళ్ళు అవుతాయి లేదా ప్లాన్ బికి వెళ్ళిపోయి ఉంటాం లేదా ఏదో ఒక చిన్నపాటి ఉద్యోగం చేసుకుంటూ సబ్జెక్టుని మరచి పోయి ఉంటాము. ఎందుకంటే మనం ఎల్లకాలం పోటీ పరీక్షల ప్రిపరేషన్‌లో ఉండలేము కదా!

ప్రభుత్వాలు కూడా నిరుద్యోగుల పట్ల దయ తలచాలి. తాము గెలవడానికి నిరుద్యోగులు గట్టిగా భుజం కాస్తారు. తరువాత ఆ నిరుద్యోగులకే జాబ్ నోటిఫికేషన్‌లు ఇవ్వడానికి ప్రభుత్వాలు మీన మేషాలు లెక్కిస్తుంటాయి. ఒక నిరుద్యోగి పడే వేదన మానసికంగా అంతా ఇంతా కాదు. కళ్ళల్లో వత్తులు వేసుకొని నోటిఫికేషన్‌ల కొరకు సంవత్సరాల తరబడి ఎదురు చూడడం, అనంతరం కళ్ళు కాయలు కాసేలా, కళ్ళల్లో నీరింకిపోయేలా చదవటం చేస్తారు. జాబ్ వస్తే జీవితంలో స్థిరపడి అమ్మానాన్నలను మంచిగా చూసుకోవచ్చన్న స్వార్థం తప్ప ఒక నిరుద్యోగికి ఇంకేముంటుంది. రేపు జాబ్ సాధించిన తరువాత ఇఎమ్ఐలో లోనుతీసి ఒక ఇల్లు కట్టుకుంటారు. అంటే నేటి పెన్షన్‌లు లేని జాబ్‌లో ఎన్నాళ్ళు చేసుకుంటే అన్నాళ్ళు జాబ్. ప్రభుత్వాలు జీతాలతో పాటు ఇచ్చే డి.ఏ.లు, ఎరియర్‌లు లాంటివి వాటికి ఇష్టం ఉంటే ఇస్తాయి..లేకపోతే నానబెడతాయి. అందుకనే అంటాను...ప్రభుత్వాలు ఉచిత పథకాలపై పెట్టే ఖర్చు తగ్గించుకొని, పథకాలను తగ్గించుకొని నిరుద్యోగుల కళ్ళల్లో సంతోషం నింపాలి. ఉభయ తెలుగు రాష్ట్రాల్లోనూ గత ప్రభుత్వాలు ఉచిత పథకాలను చాలానే ఇచ్చాయి. కాని అవి ఓడిపోయాయి. కనుక ఉచిత పథకాల ద్వారా ఓట్లు రావు అన్నది ప్రస్తుత ప్రభుత్వాలు గ్రహించగలగాలి. సంక్షేమం అవసరమే. పేదరికపు రేఖకి దిగువున ఉన్నవారిని ప్రభుత్వాలు ఆదుకోవలసినదే. సంక్షేమం చేయవలసినదే. కాని యువతను రెండో లేదా మూడో ప్రిఫరెన్స్‌గా పెట్టుకుంటే యువత పెడదారిన పడే అవకాశం ఉంది. యువత విలువైన మానవ వనరు. దానిని పాలనలోకి తీసుకొని యువత ఆలోచనలకి పదును పెట్టాలి. లేకపోతే యువత నిర్వీర్యం అవుతుంది.



హిస్టరీ రఫీసార్
అసిస్టెంట్ ప్రొఫెసర్
సెల్: 9848827238

APPSC,TGPSC, DSC, SSC, RRB, POLICE and Other Competitive Exams

# కరెంట్ అఫైర్స్

September 2025

**1.** మహిళలను ఆర్థికంగా శక్తివంతం చేయడానికి ముఖ్యమంత్రి మహిళా ఉపాధి పథకాన్ని ఏ రాష్ట్రంలో ప్రారంభించారు?
1. మధ్యప్రదేశ్ 2. రాజస్థాన్
3. బీహార్ 4. ఉత్తర ప్రదేశ్

**2.** డ్రోన్లు మరియు యాంటీ-డ్రోన్ వ్యవస్థలపై దృష్టి సారించి ఏ దేశం తన అతిపెద్ద ఉమ్మడి సైనిక వ్యాయామం 'కోల్డ్ స్టార్ట్' నిర్వహించబోతోంది?
1. యునైటెడ్ స్టేట్స్ 2. రష్యా
3. చైనా 4. భారతదేశం

**3.** ప్రపంచంలో మొట్టమొదటి AI-జనరేటెడ్ జీనోమ్ను సృష్టించిన స్టాన్ఫోర్డ్ మరియు ఆర్క్ ఇన్స్టిట్యూట్ ఏ దేశంలో ఉన్నాయి?
1. అమెరికా 2. కెనడా
3. జర్మనీ 4. చైనా

**4.** ఇటీవల 'అహల్యానగర్'గా పేరు మార్చబడిన అహ్మద్నగర్ రైల్వే స్టేషన్ ఏ రాష్ట్రంలో ఉంది?
1. గుజరాత్ 2. మహారాష్ట్ర
3. మధ్యప్రదేశ్ 4. రాజస్థాన్

**5. 2028 ప్రపంచ జూనియర్ షూటింగ్ ఛాంపియన్షిప్‌ను ఎవరు నిర్వహిస్తారు?**
1. ఆస్ట్రేలియా 2. చైనా
3. భారతదేశం 4. యుఎస్ఎ

**6. జితేంద్ర పాల్ సింగ్ ఇటీవల ఏ దేశానికి భారతదేశ కొత్త రాయబారిగా నియమితులయ్యారు?**
1. యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా
2. ఇజ్రాయెల్ 3. ఫ్రాన్స్ 4. జర్మనీ

**7.** ప్రపంచంలోనే అతిపెద్ద డేటా సెంటర్ను ఈ క్రింది ఏ రాష్ట్రంలో నిర్మిస్తారు?
1. గుజరాత్ 2. ఒడిశా
3. మహారాష్ట్ర 4. ఉత్తర ప్రదేశ్

**8. T-20 అంతర్జాతీయ క్రికెట్లో 100 వికెట్లు తీసిన తొలి భారతీయుడు ఎవరు?**
1. జస్ప్రీత్ బుమ్రా 2. యుజ్వేంద్ర చాహల్
3. భువనేశ్వర్ కుమార్ 4. అర్ష్దీప్ సింగ్

**9. ఆత్మనిర్భర్ భారత్ చొరవ కింద భారతదేశం ఆఫ్రికాలో తన మొదటి రక్షణ తయారీ కర్మాగారాన్ని ఏ దేశంలో ప్రారంభిస్తుంది?**
1. మొరాకో 2. కెన్యా
3. నైజీరియా 4. ఘనా

**10. సెప్టెంబర్ 17వ తేదీని సంతాప దినంగా ప్రకటించిన దేశం ఏది?**
1. భారతదేశం 2. నేపాల్
3. పాకిస్తాన్ 4. బంగ్లాదేశ్

**11. ఉజ్బెకిస్తాన్లో జరిగిన గ్రాండ్ స్విస్ చెస్ టోర్నమెంట్ 2025 ను గెలుచుకున్న ఆటగాడు ఎవరు?**
1. వైశాలి రమేష్బాబు 2. విదిత్ గుజరాతీ
3. అనీష్ గిరి 4. మాగ్నస్ కార్ల్సెన్

**12. పసిఫిక్ రీచ్ 2025 (XPR- 25) సైనిక వ్యాయామం ఏ దేశంలో ప్రారంభించబడింది?**
1. సింగపూర్ 2. మలేషియా
3. ఫిలిప్పీన్స్ 4. ఆస్ట్రేలియా

**13. ఇటీవల, మారిషస్ కోసం భారతదేశం ఎన్ని మిలియన్ డాలర్ల ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీని ప్రకటించింది?**
1. 680 మిలియన్ డాలర్లు
2. 685 మిలియన్ డాలర్లు
3. 690 మిలియన్ డాలర్లు
4. 695 మిలియన్ డాలర్లు

**14. ఇటీవల, ఏ దేశానికి చెందిన మాజీ ప్రధాన న్యాయమూర్తి సుశీలా కర్కి ఆ దేశ కొత్త ప్రధానమంత్రిగా నియమితులయ్యారు?**
1. భారతదేశం 2. నేపాల్
3. భూటాన్ 4. శ్రీలంక

**15. ఏ సంవత్సరం నాటికి భారతదేశం నికర-సున్నా ఉద్గారాలను సాధించాలని లక్ష్యంగా పెట్టుకుంది?**
1. 2040 2. 2050 3. 2070 4. 2060

| | | | | |
|---|---|---|---|---|
| **జవాబులు:** 1)3 | 2)4 | 3)1 | 4 ) 2 | |
| 5)1 | 6)2 | 7)1 | 8)4 | 9 ) 1 |
| 10)2 | 11)1 | 12)1 | | |
| 13)1 | 14)2 | 15)3 | | |



N.Jagadeesh,
Content Writer
V. J. Study Circle

# వైసీపీ స్టేట్ బీసీ సెల్ జాయింట్ సెక్రటరీగా శెట్టుపల్లి పూర్ణబాబు

**– మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన శెట్టుపల్లి**
**– పూర్ణను అభినందించిన పార్టీ శ్రేణులు, అభిమానులు**



**నేటిదినపత్రిక సూర్య, ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రతినిధి :** వైసీపీ స్టేట్ బీసీ సెల్ జాయింట్ సెక్రటరీ గా శెట్టుపల్లి పూర్ణ బాబు ఎన్నికైనట్లు "నేటిదినపత్రిక సూర్య" కు ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా శనివారం రాత్రి సంబంధిత అధికార ప్రకటనను వైసీపీ కేంద్ర కార్యాలయం నుండి వెలువడినట్లు పేర్కొన్నారు. పూర్ణ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఇంత పెద్ద పదవిని అప్పజెప్పిన వైసీపీ అధినేత వైయస్ జగన్మోహనరెడ్డి కి, పదవి రావడానికి కృషి చేసిన మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నడూ లేని విధంగా రజకులకు రాష్ట్రంలో ప్రాధాన్యత కల్పించిన ఘనత వైసీపీ అధినేత, కాసు కే దక్కుతుందని తెలిపారు. రాబోవు ఎన్నికల్లో రాష్ట్రంలో జగన్ గెలుపుకు, గురజాల నియోజకవర్గంలో కాసు మహేష్ రెడ్డి గెలవడానికి నిరంతరం పాటు పడతానని శెట్టుపల్లి వెల్లడించారు. అలాగే రజకుల అభివృద్ధికి పాటు పడతానని వ్యాఖ్యానించారు. స్టేట్ బీసీ సెల్ జాయింట్ సెక్రటరీగా నియమితులైన శెట్టుపల్లి ని పలువురు వైసీపీ స్టేట్ శ్రేణులతోపాటు పట్టణ ప్రముఖులు, పుర:ప్రముఖులు అభినందించారు.

# తెనాలిలో రెసిడెన్షియల్ పాఠశాల ఏర్పాటు చేయాలి



**తెనాలి, మేజర్ న్యూస్ :** తెనాలి నియోజకవర్గ పరిధిలో సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల ఏర్పాటుకు కృషి చేయాలని రాష్ట్ర మంత్రి నాదెండ్ల మనోహర్ ను యాక్ట్, అంబేద్కర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఆళ్లమూడి ప్రభాకరరావు కోరారు. తెనాలిలోని మంత్రి కార్యాలయంలో ఆదివారం కలిసి ఈ మేరకు ఆయనకు వినతిపత్రం అందించారు. ఆయన వెంట మాజీ కౌన్సిలర్ మేకల చిట్టిబాబు ఉన్నారు.


జనం కోసమే
నేటి దినపత్రిక
సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత
శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని
ముఖులిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా
మీ అభిప్రాయాలను క్లుప్తంగా తెలియజేయాలని
ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియజేస్తున్నాం..

ఎన్.లక్ష్మీనారాయణ
రీజనల్ మేనేజర్
సెల్: 6301107116

పి.బాలు
బ్యూరో ఇంఛార్జ్
సెల్: 9440747307


# ఆటో డ్రైవర్లకు ఆసరా ప్రభుత్వం

**– మన్నవ. మోహన్ కృష్ణ వెల్లడి**



**గుంటూరు, మేజర్ న్యూస్ :** ఆటో డ్రైవర్లకు దసరా కానుకగా కూటమి ప్రభుత్వం చేపట్టిన "ఆటో డ్రైవర్ల సేవలో పథకం" కార్యక్రమంలో కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ , సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ , గుంటూరు శాసనసభ్యురాలు గళ్ళా మాధవి తో కలిసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్ మన్నవ మోహనకృష్ణ శనివారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా మన్నవ మోహనకృష్ణ మాట్లాడుతూ... ఆటో డ్రైవర్ల కష్టాలు తెలిసిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎన్నికల ముందు ఇవ్వని హామీని కూడా ఆటో డ్రైవర్ల కోసం ఏడాదికి రూ. 15000 ఆర్థిక సాయం అందించే గొప్ప సంక్షేమ పథకం ప్రారంభించటం వల్ల దసరా పండుగ రెట్టింపు అయింది. ఈ పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 2.90 లక్షల ఆటో, మ్యాక్సీ క్యాబ్, మోటార్ క్యాబ్ డ్రైవర్లకు ఏటా రూ. 15,000 ఆర్థిక సాయం అందించబడుతుంది. మొత్తం రూ. 436 కోట్లు లబ్ధిదారుల ఖాతాల్లో నేరుగా జమ కాగా, గుంటూరు జిల్లాలో 13,194 మందికి దాదాపు రూ. 20 కోట్లు జమయ్యాయి అని మన్నవ మోహన కృష్ణ అన్నారు.

# భారీ వర్షాలు

రానున్న మూడు గంటలు పలు జిల్లాలకు పిడుగుపాటు హెచ్చరిక హెచ్చరికను విపత్తుల శాఖ డైరెక్టర్ ప్రకార జై తెలిపారు. ఆదివారం భారీ నుండి అతివారి వర్షాలు తోపాటు పిడుగులు పడే అవకాశం ఉందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నతరేకులు జారీ చేశారు. రెడ్ అలెర్ట్ విజయనగరం, విశాఖ, అల్లూరి, అనకాపల్లి, కోనసీమ,గుంటూరు, పల్నాడు జిల్లాల్లో కొన్నిప్రాంతాల్లో పిడుగులతో కూడిన మోస్తరు నుంచి భారీ వర్షాలు ఆరెంజ్ అలెర్ట్ కాకినాడ, తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి, ఏలూరు, బాపట్ల, ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లో కొన్నిప్రాంతాల్లో పిడుగులతో కూడిన మోస్తరు వర్షాలు ,ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని,చెట్ల క్రింద ఉండకూడదని అప్రమత్తంగా ఉండి, ఇంట్లోనే సురక్షితంగా ఉండండి. ప్రఖర్ జైన్, ఎండీ, విపత్తుల నిర్వహణ సంస్థ కోరారు.

# సర్టిఫికెట్‌లు ఇవ్వకుండా భాష్యం ఉద్యోగుల వేధింపులు

**గుంటూరు, సూర్య న్యూస్ :** చంద్రమౌళి నగర్‌లోని భాష్యం విశ్వకర్మ జూనియర్ కాలేజీ యాజమాన్యం ఇంటర్ పూర్తిచేసిన విద్యార్థినికి సర్టిఫికెట్లు ఇవ్వకుండా వేధింపులకు గురిచేస్తోంది. భాష్యం విద్యాసంస్థ డీన్ సత్యప్రసాద్, మరో ఉద్యో కుమార్ సంబంధిత విద్యార్థి తల్లిదండ్రుల వద్ద కొంత డబ్బులు తీసుకుని ఇంతవరకూ విద్యాసంస్థలకు చెల్లించలేదు. ఆ విద్యార్థి ప్రస్తుతం బిటెక్ మొదటి సంవత్సరం చదువుతోంది. ఇంజనీరింగ్ కాలేజీ వారు సర్టిఫికెట్ల కోసం రోజూ విద్యార్థిని అడుగుతున్నారు. ఈ విషయం భాష్యం కాలేజీ డీన్‌కు, ఉద్యోగికి చెప్పినా తాత్సారం చేస్తున్నారు. దీంతో ఆ విద్యార్థి, తల్లిదండ్రులు తీవ్ర మనోవేదన చెందుతున్నారు. విద్యార్థి సర్టిఫికెట్లు లేనిదే కాలేజీకి వెళ్లనని, దీంతో తన చదవుకు తీవ్ర ఆటంకం కలుగుతోందని బాధపడుతోంది. ఈ విషయం డీన్‌కు, ఉద్యోగికి చెప్పినా నిమ్మకు నీరెత్తినట్లు ప్రవర్తిస్తున్నారు. భాష్యం విద్యాసంస్థల ఛైర్మన్ రామకృష్ణ గారు, సంబంధిత విద్యాశాఖాధికారులు ఈ విషయంపై ఎంక్వయిరీ వేసి వెంటనే సర్టిఫికెట్లు ఇప్పించవలసినదిగా విద్యార్థిని తల్లిదండ్రులు కోరుతున్నారు. ఇలాంటి నీచ ఉద్యోగుల వల్ల కనీసం ఆడపిల్లలు చదువకోలేక పోతున్నారు.

# నక్షత్ర వనం ప్రారంభం

**– కలెక్టర్ కు ప్రశంసలు**



**నరసరావుపేట మేజర్ న్యూస్:** బొప్పూడి గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామీ, శ్రీ చెన్నకేశవ స్వామి, శ్రీ మల్లేశ్వరస్వామి వార్ల దివ్య వనములలో శ్రీ సత్యసాయి సేవ సమితి దేవాదాయ శాఖ సంయుక్తంగా ఏర్పాటు చేసిన నక్షత్రవనం ను ఘనంగా ప్రారంభించారు. కార్యాక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా , హైకోర్టు న్యాయమూర్తులు , జిల్లా ఎస్పీ కృష్ణారావు లు తో పాటు పలువురు జిల్లా అధికారులు పాల్గొన్నారు.









# సెలూన్, స్పా కేంద్రాల్లో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి

**– జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ**




**గుంటూరు, మేజర్ న్యూస్ :** సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో భాగంగా సెలూన్, స్పా తదితర వాణిజ్య కార్యకలాపాలు గల కేంద్రాల్లో సోమవారం పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ సంబంధిత అధికారులను ఆదేశించారు. సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ పై ఆదివారం సంబంధిత అధికారులతో జాయింట్ కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. సోమవారం పెద్ద ఎత్తున ఈ అవగాహన కార్యక్రమాలను చేపట్టాలని అన్నారు. 7,8 తేదీలలో విద్యా సంస్థలలో ఈ నెల 7,8 తేదీలలో జిల్లాలో గల పాఠశాలలు, కళాశాలలు తదితర అన్ని విద్యాసంస్థలలో సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ పై కార్యక్రమాలు నిర్వహించాలని విద్యాశాఖ అధికారులను ఆయన ఆదేశించారు. విద్యాసంస్థల్లో వ్యాసరచన, చిత్రలేఖనం, వక్తృత్వం తదితర పోటీలను నిర్వహించాలని సూచించారు. ఇందుకుగాను వివిధ అంశాలను ఇతివృత్తంగా తీసుకోవాలని చెప్పారు. భారతదేశంలో జీఎస్టీ పరిణామం భావన నుండి అమలు వరకు, తరువాత వచ్చిన సంస్కరణలు, భారతదేశ చరిత్రలో అతి పెద్ద పన్ను పరివర్తనగా దాని ప్రాముఖ్యత, "ఒకే దేశం, ఒకే పన్ను" పన్ను రేట్లు/శ్లాబ్‌లు, మునుపటి పరోక్ష పన్నులను సరళీకృతం చేయడంలో దాని పాత్ర, ఆర్థిక వ్యవస్థ మరియు సమాజంపై జీఎస్టీ ప్రభావం, పన్ను వ్యవస్థలను డిజిటలైజ్ చేయడంలో దాని పాత్ర, వ్యాపార నియంత్రణ, వినియోగదారుల పొదుపులు, క్రాస్–స్టేట్ వాణిజ్యం, ఆదాయ ఉత్పత్తి మరియు వ్యాపారం చేయడంలో సౌలభ్యంపై ప్రభావాలు, అమలు యొక్క ప్రయోజనాలు, సవాళ్లు.. పారదర్శకత, తగ్గిన పన్ను భారం, మెరుగైన సమ్మతి వంటి ప్రయోజనాలు, నిర్దిష్ట మినహాయింపులు, దేశ ఆర్థిక వ్యవస్థ అధికారికీకరణ, ఇన్‌పుట్ టాక్స్ క్రెడిట్‌లు, డిజిటల్ ఫైలింగ్, సమ్మతి ప్రోత్సాహకాల ద్వారా చిన్న వ్యాపారాలను అధికారిక రంగంలో చేరడానికి ప్రోత్సాహం, రేట్లను హేతుబద్ధీకరించడం, పన్ను ఆధారాన్ని విస్తృతం చేయడం, సవరించిన పన్ను స్లాబ్‌లు, మరిన్ని వస్తువులు, సేవలను చేర్చడానికి చర్యలు, రంగాలవారీ ఈక్విటీ కోసం తీసుకున్న చర్యలు వంటి జీఎస్టీ 2.0 సంస్కరణల ప్రభావం, సామాన్యుడికి ఉపశమనం, సాంకేతిక ఆవిష్కరణలను ఉపయోగించడం, ఇ–ఇన్‌వాయిసింగ్, డిజిటల్ రీఫండ్‌లు, ఫైలింగ్ ఆటోమేషన్, పన్ను చెల్లింపుదారుల అనుభవాన్ని సరళీకృతం చేయడంలో సాంకేతికత పాత్రలో పురోగతి.,"పన్ను భారం నుండి పన్ను ఉపశమనం వరకు నిత్యావసరాలను ఎలా అందుబాటులోకి తెస్తుంది", "సరసమైన గృహనిర్మాణం మరియు మౌలిక సదుపాయాలు – భారతదేశాన్ని నిర్మించడంలో జీఎస్టీ పాత్ర", వాహనాలు, రవాణాను ఎలా మరింత అందుబాటులోకి తెస్తుంది, మెరుగైన గ్రామీణ కనెక్టివిటీ, సురక్షితమైన రవాణా ఎంపికలు, విద్యా సామగ్రిపై పన్ను ఉపశమనం, స్టార్టప్‌లకు మద్దతు ప్రభావం, చౌకైన మందులు, సులభమైన బీమా" తదితర అంశాలలో పోటిలు నిర్వహించాలని అన్నారు. కార్యక్రమంలో భాగంగా చేపడుతున్న కార్యక్రమాల ఫోటోలు వీడియోలను సంబంధిత పోర్టల్ లో ఎప్పటికప్పుడు అప్లోడ్ చేయాలని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. ఈ టెలి కాన్ఫరెన్స్ లో జిఎస్టి జాయింట్ కమిషనర్ బి. గీతమాధురి, జిల్లా విద్యాశాఖ అధికారి రేణుక తదితరులు పాల్గొన్నారు.